సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

Telangana

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | బుధవారం 03 సెప్టెంబర్ 2025

సంపుటి: 16 | సంచిక: 245

పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## ఖనిజాల రీసైక్లింగ్‌కు ప్రోత్సాహం

- 1,500 కోట్లతో పథకానికి ఆమోదం
- పెద్ద యూనిట్లకు రూ.50కోట్ల పరిమితి
- చిన్న యూనిట్లకు రూ.25 కోట్ల పరిమితి
- కేంద్ర కేబినెట్ సమావేశంలో నిర్ణయం
- పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర



న్యూఢిల్లీ,సెప్టెంబర్3(సాక్ష్యం): ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం కేంద్రమంత్రివర్గం సమావేశమైంది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. దేశంలో కీలకమైన ఖనిజాల రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడానికి రూ. 1,500 కోట్ల ప్రోత్సాహక పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం 2025-26 ఆర్థిక

మిగతా 2 లో..

## భారత్ సుంకాలు విధిస్తూ చంపేస్తోంది

- చైనా, బ్రెజిల్ లది కూడా అదే విధానం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

న్యూఢిల్లీ,సెప్టెంబర్3(సాక్ష్యం): తమపై పలు దేశాలు సుంకాలు విధిస్తూ చంపేస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. "చైనా సుంకాలతో చంపేస్తోంది. భారతదేశం కూడా టారిఫ్ లతో

2 లో

## నివేదికపై స్టే ఇవ్వలేం

- మాజీ అధికారి పిటిషన్ పై హైకోర్టు
- ఘోష్ కమిషన్ నివేదికపై సవాల్

హైదరాబాద్,సెప్టెంబర్3(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికపై

2 లో

## భగ్గుమంటున్న బంగారం ధరలు

లక్షా పదివేల దిశగా పరుగులు

న్యూఢిల్లీ,సెప్టెంబర్3(సాక్ష్యం): బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. గత 10 రోజులుగా పెరుగుతూ వస్తున్న గోల్డ్ రేట్స్.. ఎప్పుడూ లేని విధంగా

2 లో

## కొండపోచమ్మ సాగర్‌కు భారీగా గోదావరి జలాలు

సిద్దిపేట,సెప్టెంబర్3(సాక్ష్యం): గజ్వేల్ పరిధిలోని మర్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ జలాశయంలోకి గోదావరి జిల్లాలను ఎత్తిపోసే ప్రక్రియ ప్రారంభమైంది. రంగనాయక సాగర్ జలాశయం నుంచి మల్లన్న సాగర్ జలాశయంలోకి ఎనిమిది పంపుల ద్వారా

2 లో




## 12, 28శాతం రెండు శ్లాబ్‌ల తొలగింపు

న్యూఢిల్లీ,సెప్టెంబర్3: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఢిల్లీలో జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం జరిగింది. సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఢిల్లీలో జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం జరిగింది. సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 22 నుంచి కొత్త జీఎస్టీ శ్లాబ్ రేట్లు అమలు కానున్నాయి. 5, 18 శాతం శ్లాబ్‌లు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా

మిగతా 3 లో..

- 5, 18 శాతం శ్లాబ్‌లు కొనసాగించాలని నిర్ణయం
- హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీని పూర్తిగా రద్దు
- లగ్జరీ వస్తువులపై 40 శాతం పన్ను విధింపు
- నిత్యావసరాలు, పాల ఉత్పత్తులపై తగ్గింపు
- పాన్ మసాలా, సిగరెట్లపై పన్నులు కొనసాగింపు
- ఈ నెల 22 నుంచి కొత్త జీఎస్టీ విధానం అమలు
- రెండు ప్రధాన స్లాబ్‌లకు జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం
- జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కీలక నిర్ణయాలు

ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇస్తామని గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రకటించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిందని చెప్పారు. హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని పేర్కొన్నారు. గృహ, రెవెన్యూ శాఖను తన దగ్గర ఉంచుకునే అవకాశం ఉన్నా పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించినట్లు తెలిపారు. గృహ నిర్మాణశాఖను మంత్రి పొంగులేటి సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ఆయనను సీఎం ప్రశంసించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని, ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిదని సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రతి పేదవాడికి ఇల్లు

- ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు
- కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం
- ఇందిరమ్మ ఇళ్ల బాధ్యత తీసుకున్న పొంగులేటి
- పదేళ్లుగా లేని రేషన్‌కార్డులు ఇచ్చాం
- పేదలందరికి సన్నబియ్యం సరఫరా
- బీఆర్ఎస్ సచ్చిన పాము.. మళ్లీమళ్లీ చంపడమా?
- పంపకాల కోసమే కుటుంబ కలహాలు
- కత్తులతో ఒకరినొకరు పొడుచుకుంటున్నారు
- వారి పంచాయితీలో తలదూర్చే సమయంమాకెక్కడిది
- నేను ప్రజల వెనకే ఉన్నా.. నేనెవరి వెనకాలేను
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సీఎం రేవంత్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్3(సాక్ష్యం): హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు-..

మిగతా 2 లో..

## పాలమూరును ఎండబెట్టిన కేసీఆర్

- ఎంపిగా గెలిపించినా పట్టించుకోని నేత
- తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందని మోసపోయాం
- గ్రీన్‌ఛానల్ ద్వారా ప్రాజెక్టులకు నిధులు మంజూరు
- మూసాపేట కార్నింగ్ కంపెనీ రెండో యూనిట్ ప్రారంభం
- అవకాశాలను అంది పుచ్చుకోవాలని సిఎం రేవంత్ పిలుపు



మహబూబ్ నగర్,సెప్టెంబర్3(సాక్ష్యం): ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాపేట మండలం వేముల కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక ఏ కాలేజీలా మాత్రమే ఉండిందని

మిగతా 2 లో..



"నేను రామన్నను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా? నాకైతే అనుమానమే." - కవిత

## రేవంత్‌తో హరీష్‌రావు కుమ్మక్కు

- బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు
- రేపు కేటీఆర్‌కు కూడా ఇలాంటి గతే పడుతుంది
- నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు
- కేసీఆర్ ఇది గుర్తించి ముందుకు సాగాలి
- గుంటనక్కలు హరీష్, సంతోష్‌ల పట్ల జాగ్రత్త
- హరీష్ రావు బబుల్ షూటర్
- సమస్యను సృష్టించి సాల్వ్ చేసానని చెప్తాడు
- సంతోష్‌కు ధనదాహం ఎక్కువే
- పోచంపల్లి శ్రీనివాసరెడ్డితో వెంచర్లు
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,సెప్టెంబర్3(సాక్ష్యం): బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కెసిఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను

మిగతా 3 లో..

## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

### ప్రజలకు దమ్మిడీ మేలుచేసేది కాదు

### కాంగ్రెస్‌పై మరోమారు కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,సెప్టెంబర్3(సాక్ష్యం): కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు-300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి

మిగతా 3 లో..

## 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

- హాజరవుతున్న హోంమంత్రి అమిత్ షా
- 6న గణేశ్ నిమజ్జన సెలవు ప్రకటన
- నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి: డిసిపి

హైదరాబాద్,సెప్టెంబర్3(సాక్ష్యం): హైదరాబాద్‌లో నిర్వహించే గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు ఈ నెల 6న కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా రానున్నారు. మోజంజాహి మార్కెట్ వద్ద గణేశ్ విగ్రహాలకు స్వాగతం పలికి ప్రసంగిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1:10కి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు.

మిగతా 2 లో..

## చైనా ఆయుధ ప్రదర్శన

అత్యాధునిక భారీ అణు క్షిపణి డీఎఫ్-5సీ ప్రదర్శన క్షిపణి రేంజ్ 20,000 వేల కిలోమీటర్లకు పైనే..




బీజింగ్, సెప్టెంబర్3 : జపాన్‌పై రెండో ప్రపంచ యుద్ధంలో గలిచి 80 ఏళ్లు పూర్తయిన వేళ చైనా ఆయుధ ప్రదర్శన చేసింది. బీజింగ్‌లో అధునాతన యుద్ధ విమానాలతో పాటు మిసైళ్లు, ఎలక్ట్రానిక్ యుద్ధ సామగ్రిని ప్రదర్శించింది.ఇందులో అత్యాధునిక భారీ అణు క్షిపణి డీఎఫ్-5సీ కూడా ఉంది. ఈ క్షిపణి రేంజ్ 20,000 వేల కిలోమీటర్లకు పైగానే ఉంటుంది. అంటే భూగోళం మొత్తం ఉంటుంది. ప్రపంచంలోని ఏ లక్ష్యాన్నైనా ఇది చేరుకుని, విధ్వంసం సృష్టించగలదు. డీఎఫ్-5సీని

మిగతా 3 లో..

# సంపాదకీయం

## అవినీతి కారణంగా బిఆర్ఎస్ అంతర్ధానం!

బిఆర్ఎస్‌లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కెసిఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బిఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కెసిఆర్ కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కెసిఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవలం ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కెసిఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బిఆర్ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడగలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉండాలి. కానీ కెసిఆర్ తనకు నచ్చిన విధంగా ఉంటూ వచ్చాడు. అధికారం ఉన్నప్పుడు నడిచింది. కానీ ఇప్పుడు నడవదు. అందుకే బిఆర్ఎస్ మనుగడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనను జైలులో వేసినా గట్టిగా నిలబడి కొట్లాడాడు. పార్టీలో కార్యకర్తలకు, నేతలకు ధైర్యం ఇచ్చాడు. తరిగి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే వరకు విశ్రమించలేదు. ఇది చంద్రబాబు పట్టుదలకు తార్కాణంగా చూడాలి. చంద్రబాబుతో పోలిస్తే వయసులో చిన్నవాడైనా కెసిఆర్ అంతగా ఏనాడూ నిలబడలేకపోయారు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. అవసరార్థం అది కామన్‌గా జరుగుతూనే ఉంటుంది. కాదనుకుంటే వదిలేస్తుంటారు. చంద్రబాబులాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతో నూ కాంగ్రెస్ తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టి రాజకీయం నెరప లేదు. వారు ప్రజల్లో ఉంటూనే రాజకీయం చేశారు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించే వారు కారు. పట్టుబట్టి మళ్లీ గెలవడానికి సర్వశక్తులు ఒడ్డేవారు. ఆ తెగువ కేసీఆర్‌లో కనిపించడం లేదు. ప్రజలకు అసవరమైతే వారే ఓటేస్తారని భావించే రకంగా కెసిఆర్ ఉంటున్నారు. అందుకే ఆయన పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ దూరం కావడంతో పాటు, కెసిఆర్ నేల విడిచి సాము చేయడం వల్ల పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటుందన్నది ముమ్మాటికి నిజం. కవితను బయటకు పంపడం ద్వారా ఓ రకంగా పార్టీకి మరిన్ని సంక్షోభాలు తెచ్చుకున్న ట్లుగానే గుర్తించాలి. అలాగే పార్టీ అవినీతి పాలన చేసిందన్న వాదనకు కవిత వ్యాఖ్యలు బలం చేకూర్చాయి. హరీష్ రావు, సంతోష్‌లపై అవినీతి మరకలు వేసినా అవి నేరుగా కెసిఆర్‌కే తాకాయని గుర్తించాలి. ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్ దగ్గర లేకపోవడం కూడా ఇందుకు కారణంగా చూడాలి. అధికారం వస్తే అనుభవించండ లేకుంటే వదిలేయడం అన్న తార్కిక ధోరణిలో కెసిఆర్ ఉండడం కూడా పార్టీ పతనానికి కారణంగా చూడాలి. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేం దుకు తోడ్పడింది. కానీ దానిని ఆయన గుర్తించలేదు. జయశంకర్ సార్ ఎన్ని అవమానాలు ఎదురైనా ఓర్మితో భరించారు. ఇక కోదండరామ్‌తో పాటు అనేకమంది ఉద్యమకారులను కెసిఆర్ మెడపట్టి గెంటేశారు. అసోంలో అస్సాం గణపరిషత్ కూడా ఇలాగే పతనం అయ్యింది. ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం, తండ్రి తరవాత వారు పెత్తనం చేయడం సహజం. మమతా బెనర్జీకి కూడా మేనల్లుడు వారసుడిలా వెన్నంటి ఉన్నారు. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూప్రసాద్, కరుణానిధి, శిబూ సోరెన్‌ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. జయలలిత ఉన్నప్పుడు నెచ్చెలి శశికళ పెత్తనం చేశారు. కానీ పార్టీని దెబ్బతీయలేదు. కాంగ్రెస్‌లో కూడా రాహుల్, ప్రియాంక ఎంత సన్నిహితంగా, ఎవరి బాధ్యతలు వారు నెరవేరుస్తూ, అధికారం కోసం చెమటోడుస్తున్నారు. కానీ బీఆర్ఎస్ కుటుంబసభ్యుల వల్ల దెబ్బతింటున్నదని గట్టిగా చెప్పానికి కవిత సస్పెన్షన్ కారణంగా చూడాలి. కేసీఆర్ పార్టీని గాలికి వదిలేయడం, ప్రజల్లోకి రాకపోవడం, చుట్కోటరీల ప్రభావానికి లోను కావడం వల్ల కవితను దూరం చేసుకోవడంతో పాటు, ఇంటిగుట్టును రోడ్డున పడేసుకున్నారు. కెసిఆర్ అప్రమత్తంగా, జాగ్రత్తగా లేకపోవడం వల్ల, సరైన మార్గదర్శకత్వం అందించపోవడం వల్ల, ఎవరి పాత్ర ఏంటన్నది నిర్దేశించకపోవడం వల్ల ఇప్పుడు కోలుకోలేని దెబ్బతిన్నారనే చెప్పాలి. కెసిఆర్ విషయాన్ని గ్రహించరు...ఎవరైనా ఏమైనా చెబితే అర్థం చేసుకోరు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పగలనని ఆశించిన కెసిఆర్ అలా ప్రచారం చేసుకున్న తీరు కూడా ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తి చూపింది. ఫాంహౌజ్‌లో ఉంటూ పూర్తిగా జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం సాధ్యం కాదని తెలుసుకోలేదు. ఇంటిని చక్కదిద్దుకోలేక ఇప్పుడు ప్రజల్లో అభాసు పాలయ్యారు. ఇంటిగుట్టును బయటపెట్టుకున్నారు. కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో అవినీతిపై విచారణ జరుగుతున్న వేళ దానిని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలం కావడం కూడా కెసిఆర్ నాయకత్వ లోపానికి నిదర్శనంగా చూడాలి. అలాగే తనచుట్టూ రాజకీయంగా ఆలోచనలు చేసి చెప్పే అనుభవజ్ఞులను దూరం చేసుకున్నారు. కేవలం అధికారం, డబ్బు సంపాదన మత్తులో తెలంగాణను ఆగం చేసిన పార్టీగా బిఆర్ఎస్ మిగిలిపోయింది. త్వరలో అంతర్ధానం అయినా ఆశ్చర్యం లేదు.



# ప్రతి పేదవాడికి ఇల్లు

మొదటిపేజీ తరువాయి..

కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. లక్ష కోట్లు- దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళ్లు వాళ్లు కొట్టు-కుంటూ మాపై నిందలు వేస్తున్నారు. మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు. దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని.. గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని అన్నారు. ఏటా 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవని.. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అంటూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతోంది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ తెచ్చిన ధరణికి పాతరేసి భూభారతి తీసుకొచ్చి రైతుల సమస్యలు పరిష్కరించామని వెల్లడించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు బర్రెలు, గొర్రెలు కాచుకోవాలని కేసీఆర్ పార్టీ వాళ్లు అంటారని.. వాళ్ల పిల్లలు మాత్రం చదువుకుని రాజ్యం ఏలి దోచుకుంటారట అంటూ తీవ్రంగా విమర్శించారు. టీవీలు, పేపర్లు సంపాదించుకున్నారు.. వాటి కోసం కొట్టు-కుంటు-న్నారని ఆరోపించారు. దోపిడీ సొమ్మే ఇవాళ వాళ్ల మధ్య చిచ్చు పెట్టిందని, వాటాల కోసం వాళ్లు వాళ్లు కొట్టుకుంటూ మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలే బొంద పెట్టారని.. సచ్చిన పామును చంపాల్సిన అవసరం మాకేముందని ఎద్దేవా చేశారు. మీ కుటుంబ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దని హెచ్చరించారు. బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల పైలాన్???ను ఆవిష్కరించారు సీఎం రేవంత్. అనంతరం ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్దిదారులతో కలిసి గృహ ప్రవేశం చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచలోనే మొదలైందని, ఖమ్మం జిల్లా ప్రజల తెలంగాణకు దిశ దిశను చూపించారన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిశారు. ఇది ఎన్నికల స్టంట్ కాదు. ప్రజలు ఆలోచన చేయాలి. రోటి, కప్డా, మకాన్ అనే నినాదాన్ని నాడు ఇందిరమ్మ కొనసాగిస్తే, అదే నినాదాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గల్లీ గల్లీ.. ఊరు ఊరు తిరిగి ప్రతి పేద వాడికి 25 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు ఉన్న ఊర్లోనే ఓట్లు- అడుగుతామని 2023 ఎన్నికల్లో కేసీఆర్‌కు సవాలు విసిరా. పేదలు ఇందిరమ్మ ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసినప్పుడు కలిగిన ఆనందం నేను జూబ్లీహిల్స్‌లో గృహప్రవేశం చేసిన రోజు కూడా రాలేదన్నారు. 4500 ఇండ్లు కేవలం అశ్వరావు పేటకు ఇచ్చా. కొందరికి పేదరికం అంటే ఎక్స్ కర్షన్.. మేము పేద వర్గంలో పుట్టి పెరిగి, వారితో అన్ని సమానంగా పంచుకున్నాం. పేదలుగా బతకడం మా జీవన విధానం. పేదరికం తెలిసి, కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మను పేద ప్రజల గుండెల్లో అమ్మలా గుడి కట్టుకున్నారు. పేదలు కళ్లు కాయలు కాసేలా వేచి చూసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమం అందలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయస్ఫూర్తి కలిగిన జిల్లా. అందుకే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులను చేశాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండి ఉంటే పేద వర్గాల కష్టాలు తీరిపోయేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కర్యక్రమంలో మంత్రి పొంగులేటి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# పాలమూరును ఎండబెట్టిన కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జలాలు పక్క నుంచి వెళ్తున్నా తాగు, సాగు నీటి సమస్యలు ఉన్నాయి. సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేయలేదు. తెలంగాణ ఉద్యమంలో పాలమూరు జిల్లా



జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ ఎస్సీ,ఎస్టీలకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. పాలమూరు జిల్లా ఒకనాడు వలసలకు మారుపేరు అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసపేటలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు బిడ్డల భాగస్వామ్యం లేకుండా ఏ ప్రాజెక్టు నిర్మాణం జరగలేదని పేర్కొన్నారు. చదువు, నీళ్లు జిల్లా ప్రజలకు అందుబాటు-లో లేక వలసలు పోయారు. కృష్ణా అండగా నిలిచింది. కెసిఆర్ మహబూబ్‌నగర్ ఎంపిగా గెలిపించారని సిఎం అన్నారు. కెసిఆర్‌ను ఎంపిగా గెలిపించినా తమ ప్రాంతానికి సముచిత న్యాయం జరగలేదని సిఎం రేవంత్ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పలు ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదు. పేరుకే పాలమూరు వర్సిటీ- అయినా.. పిజి కాలేజీగానే మిగిలింది. చదువు, ఉపాధి, నీటిపారుదలలో జిల్లాను అభివృద్ధి చేసుకోవాలి. ప్రణాళికలు రచించుకోకపోతే జిల్లాకు శాశ్వతంగా అన్యాయం జరుగుతుంది. జిల్లాకు ట్రిపుల్ ఐటీని మంజూరు చేసుకున్నాం. 14 అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు- చేస్తున్నాం. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి జిల్లా వేదిక కాబోతోందని సిఎం స్పష్టం చేశారు. కొడంగల్, నారాయణపేటకు ఎత్తిపోతల పథకం తెస్తే.. ఫిర్యాదు చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ భూసేకరణ కోసం వెళ్తే.. రైతులు కొడంగల్లో ఇచ్చినట్లు- రూ. 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. కొడంగల్ పరిస్థితి వేరు.. నారాయణపేట పరిస్థితి వేరు అని స్పష్టం చేశారు. నారాయణ పేట వారికి కావాలంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ఇక్కడ భూసేకరణ కోసం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాలు.. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీడియా కూడా లేనిపోని వార్తలకు అపోహలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైల్ ఉత్పత్తి చేపట్టేందుకు యత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లకు స్థలాలను చూపించండని కోరారు. గతంలో మన పేదరికాన్ని చూపేందుకు పాలకులు టోనీ బ్లెయిర్‌ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మన అభివృద్ధిని.. ప్రాజెక్టులను విద్యా సంస్థలను చూపించేందుకు వివిధ దేశాల నాయకులను పిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని రేవంత్ పేర్కొన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరుకు పెడతా అని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని వివరించారు. ఈ సమావేశంలో సీఎం వెంట మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ సుంకాలు విధిస్తూ చంపేస్తోంది

మొదటిపేజీ తరువాయి..

మమ్మల్ని చంపుతోంది. బ్రెజిల్ కూడా భారీగా సుంకాలు విధిస్తోంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. స్కాట్ జెన్నింగ్స్ రేడియో షో ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, టారిఫ్‌ల గురించి తనకు తెలిసినంతగా మరే దేశానికి అర్థం కాదని అన్నారు. భారత్‌పై 50 శాతం టారిఫ్ విధించడాన్ని ఆయన సమర్థించుకున్నారు. తమ దేశ వస్తువులపై ఆయా దేశాలు అత్యధిక టారిఫ్ విధిస్తున్నాయని ఆయన ఆరోపించారు. తమ వస్తువులపై సుంకాలు ఉండవని ఢిల్లీ అంగీకరించిందని ఆయన అన్నారు. తాను తీసుకున్న చర్యలతో ఆయా దేశాలు టారిఫ్‌లపై దిగి వస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశం భారత్ అని ఆయన ఆరోపించారు. తాను చర్యలు తీసుకోకపోతే వారు దిగి వచ్చేవారు కాదని అన్నారు. అందుకే సుంకాలు ఉండాలని, తద్వారా ఆర్థికంగా బలపడతామని ఆయన వ్యాఖ్యానించారు. వివిధ దేశాలపై విధిస్తున్న టారిఫ్‌లు అక్రమమని ఓ ఫెడరల్ అప్పీల్ న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలపై కూడా ట్రంప్ స్పందించారు. ఈ కేసును ఇతర దేశాలు స్పాన్సర్ చేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

# నివేదికపై స్టే ఇవ్వలేం

మొదటిపేజీ తరువాయి..

స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఈ నివేదికను నిలిపివేయాలని కోరుతూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషి దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా నివేదికపై తక్షణమే స్టే ఇవ్వలేమని స్పష్టం చేసింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీటిపారుదల శాఖలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన ఎస్కే జోషి, ఘోష్ కమిషన్ నివేదిక తన హక్కులకు భంగం కలిగించేలా ఉందని ఆరోపిస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలని ఆయన కోరగా, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా "అసలు కమిషన్ నివేదిక మీకు ఎలా చేరింది?" అని న్యాయస్థానం పిటిషనర్‌ను ప్రశ్నించింది. వాదనలు విన్న అనంతరం, నివేదికపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన ధర్మాసనం, ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్కే జోషిని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేసింది.విచారణ కమిషన్ తనను కేవలం సాక్షిగా మాత్రమే విచారణకు పిలిచిందని, కానీ తుది నివేదికలో తనపై ఆరోపణలు చేసిందని ఎస్కే జోషి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆరోపణలు చేసే ముందు తనకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదని, క్రాస్ ఎగ్జామిన్ చేసే అవకాశం కూడా కల్పించకుండా నివేదిక రూపొందించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. జులై 31న కమిషన్ ఇచ్చిన నివేదికలోని అంశాలను ప్రభుత్వం మీడియా సమావేశంలో వెల్లడించిందని, ఇది తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# భగ్గుమంటున్న బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి..

కొత్త గరిష్ఠాన్ని తాకాయి. బుధవారం బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా ట్రేడ్ అవుతోంది. ఈరోజు 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.880.. 22 క్యారెట్ బంగారం రూ.800 పెరిగింది. ఈ 10 రోజుల్లోనే ఏకంగా 5



వేలకు పైగా పెరగడం విశేషం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం లక్షా పది వేల రూపాయల చేరువకు వచ్చేసింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా కొనసాగుతోంది. విశాఖ, విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.1,07,120గా.. 22 క్యారెట్ ధర రూ.98,200గా ట్రేడ్ అవుతోంది. ధరలు పెరుగుతుండడంతో సామాన్యులు కంగారుపడి పోతున్నారు. ఇక దీపావళి నాటికి బంగారం ధరలు ఎలా ఉంటాయో అని -టె-న్షన్ పడుతున్నారు.మరోవైపు వెండి ధర కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. గత ఐదు రోజులుగా వెండి పెరుగుతోంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై ఈరోజు రూ.900 పెరిగి.. రూ.1,27,000గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి లక్షా 37 వేలుగా ఉంది. బుధవారం ఉదయం 10 గంటల వరకు గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్లో నమోదైన గోల్డ్, సిల్వర్ ధరలు ఇవి. ప్రాంతాల వారీగా ధరల్లో మార్పులు ఉంటాయన్న విషయం తెలిసిందే.

# ఖనిజాల రీసైక్లింగ్‌కు ప్రొత్సాహం

మొదటిపేజీ తరువాయి..

సంవత్సరం నుంచి 2030-31 సంవత్సరం వరకు ఆరు సంవత్సరాల కాలానికి వర్తిస్తుంది. ఇది కీలకమైన ఖనిజాల వెలికితీత కోసం బ్యాటరీ వ్యర్థాలు, ఈ-వ్యర్థాలను రీసైకిల్ చేసే సామర్థ్యాన్ని ప్రోత్సహిస్తుంది. కొత్త యూనిట్లలో పెట్టుబడి పెట్టడంతో పాటు ఇప్పటికే ఉన్న యూనిట్ల విస్తరణ, ఆధునీకరణ, వైవిధ్యీకరణకు ఈ పథకం వర్తిస్తుంది. యూనిట్‌కు మొత్తం ప్రోత్సాహకం పెద్ద యూనిట్లకు రూ.50కోట్లు, చిన్న యూనిట్లకు రూ.25 కోట్ల గరిష్ట పరిమితి ఉంటుంది. ఈ పథకం దాదాపు రూ.8,000 కోట్ల పెట్టుబడిని తీసుకువస్తుందని.. దాదాపు ప్రత్యక్షంగా, పరోక్షంగా 70వేల ఉద్యోగాలను తీసుకువస్తాయని భావిస్తున్నారు. ఈ పథకం నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ లో భాగంగా ఉంటుంది. భారత్‌లో ఇలాంటి ఖనిజాల దేశీయ సరఫరా పెంచడం, సరఫరా గెలుసును బలోపేతం చేయడం దీని లక్ష్యం. వీటిని ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు, ఇతర హైటెక్ పరిశ్రమలలో ఉపయోగిస్తారు. ప్రస్తుతం ఈ ఖనిజాల గనులు సిద్ధంగా ఉండి.. ఉత్పత్తిని ప్రారంభించడానికి చాలా సంవత్సరాలు పడుతుంది. రీసైక్లింగ్ కోసం ఉపయోగించే ముడి పదార్థంలో ఈ-వ్యర్థాలు (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు), లిథియం అయాన్ బ్యాటరీ స్క్రాప్, పాత వాహనాల ఉత్ప్రేరక కన్వర్టర్లు, ఇతర స్క్రాప్ ఉంటాయి. ఇది పెద్ద పారిశ్రామికవేత్తల నుంచి చిన్న వ్యవస్థాపకులు, స్టార్టప్‌ల వరకు ప్రయోజనం కలుగుతుంది. మొత్తం రూ.1500 కోట్లలో మూడింట ఒక వంతు చిన్న, కొత్త రీసైక్లర్లకు కేటాయించారు. ఈ పథకం కింద రెండు రకాల సబ్సిడీలు అందుబాటులో ఉంటాయి. మొదటిది కాపెక్స్ సబ్సిడీ, దీని కింద ప్లాంట్, యంత్రాలను ఏర్పాటు చేయడానికి 20శాతం సబ్సిడీ అందుబాటులో ఉంటుంది.

# 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

మొదటిపేజీ తరువాయి..

అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో భేటీ-కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా తీయనున్నట్లు- పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 నుంచి 3:30 వరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర హోంమంత్రి ప్రారంభించి.. కమిటీ-సభ్యులతో గ్రూప్ ఫోటో దిగనున్నారు. 3:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్-ఎస్‌బీ 28వ బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. ఐటీసీ కాకతీయ నుంచి సాయంత్రం 4 గంటలకు మెజాంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుని గణనాథులకు స్వాగతం పలకడంతో పాటు- గణేష్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగిస్తారని భాజపా వర్గాలు తెలిపాయి. గణేశ్ నిమజ్జనం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 6న శనివారం సెలవు ప్రకటించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో సెలవు ఇస్తున్నట్లు- తెలిపింది. అక్టోబర్ 11న రెండో శనివారం పనిదినంగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 6న హైదరాబాద్‌లో జరగనున్న నిమజ్జనానికి జీహెచ్ఎంసీ కట్టుదిట్టమైన ఏర్పాట్లు- చేస్తోంది. ఆరోజున సుమారు 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గణేష్ నిమజ్జనానికి పోలీస్ శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు- చేశామని సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు . నగరవ్యాప్తంగా దాదాపు 3 వేల మంది పోలీసులను మోహరించామని, అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం జరగబోతుందని చెప్పారు. ప్రతి సంవత్సరం లాగే ఖైరతాబాద్ బడా గణపతిని 6వ తేదీ ఉదయాన్నే టస్కర్ ఎక్కిస్తారని, శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి ఏర్పాట్లు- చేశామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను ఐడెంటిఫై చేసి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. ఈ సారి ఖైరతాబాద్ బడా గణపతి శోభాయాత్రకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వస్తున్నారని.. ఆయన రాక సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేస్తున్నామన్నారు డీసీపీ శిల్పవల్లి. ముఖ్యంగా చార్మినార్, ఎంజే మార్కెట్ ఏరియాలో ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులు పర్యవేక్షణ ఉంటు-ందని తెలిపారు. గణేషుడి మండపాల దగ్గర ఆకతాయిలను గుర్తించడానికి ఇప్పటికే షీ టీ-మ్స్, ఎస్వోటీ- పోలీసులు మఫ్టీలో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. వినాయక నిమజ్జనం సందర్భంగా సెప్టెంబర్ 6, 7 తేదీల్లో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆంక్షలు ఉంటాయని తెలిపారు. మిలాద్ ఉన్ నబి ర్యాలీని ముస్లింలు ఈ నెల 14కు వాయిదా వేసుకున్నారన్నారు. ఇతర జిల్లాల పోలీసులు, ప్రత్యేక బలగాలను బందోబస్తుకు వాడుతున్నామని చెప్పారు.

# కొండపోచమ్మ సాగర్‌కు భారీగా గోదావరి జలాలు

మొదటిపేజీ తరువాయి..

గోదావరి జలాలను విడుదల చేశారు. మల్లన్న సాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్ పంప్ హౌస్‌కు మూడు పంపుల ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోసే పక్రియను ఈ రోజు ప్రారంభించారు. మూడు పంపుల ద్వారా 3,750 క్యూసెక్కుల నీటిని జలాశయంలోకి విడుదల చేస్తున్నట్లు- జలాశయం నిర్వహణ విభాగం ఏఈ సాయికుమార్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో 6.85 టీ-ఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు- తెలిపారు

# రేవంత్‌తో హరీష్‌రావు కుమ్మక్కు

మొదటిపేజీ తరువాయి..

పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం పన్నారని అన్నారు. బిఆర్ఎస్‌లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారని కవిత వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు పెట్టి తిహార్ జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని కవిత తెలిపారు. గురుకులాలు, బీసీ రిజర్వేషన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు- చెప్పారు. బనకచర్ల, భద్రాచలం సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించినట్లు- కవిత తెలిపారు. సీఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని చెప్పారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని.. గులాబీ కండువాలతో అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామన్నారు. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై భారత రాష్ట్ర సమితి పెద్దలు పునరాలోచన చేయాలన్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీసీల అంశంపై మాట్లాడుతుంటే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నట్లు- చిలువలు పలువలుగా ప్రచారం చేశారు. సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని చెప్పాను. దానిలో తప్పేముంది? నా తండ్రి కేసీఆర్ చిటికెన వేలు పట్టుకుని ఓనమాలు నేర్చుకున్నా. ఆయన స్ఫూర్తితోనే సామాజిక తెలంగాణ అని మాట్లాడా. స్వతంత్ర భారతంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్. చెప్పింది చెప్పినట్లు- ఆయన చేశారు. ప్రతి కులాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. అది సామాజిక తెలంగాణ కాదా? నేనేమైనా తప్పు మాట్లాడానా? సామాజిక తెలంగాణ భారత రాష్ట్ర సమితికి అవసరం లేదా? భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా? బంగారు తెలంగాణ అంటే హరీశ్‌రావు, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే అవుతుందా?సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుంటేనే బంగారు తెలంగాణ అవుతుందని అంటూ అనేక విషయాలన మీడియాముందుంచారు. తనపై ఎలా కుట్రలు సాగించారో సోదాహరణంగా వివరించారు. నేను రామన్నను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని.. నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా.. నాకైతే అనుమానమే. హరీశ్‌రావు, సంతోష్ గురించి ఆలోచించాలని కేసీఆర్‌కు బిడ్డగా చెబుతున్నా. తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచీ హరీశ్‌రావు లేరు. పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న అంటూ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? చెప్పాలి. సంతోష్, హరీశ్‌రావు గ్యాంగ్‌లు భారత రాష్ట్ర సమితికి పట్టిన జలగలని కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. కాళేశ్వరంలో అవినీతికి హరీష్ రావే కారణమన్నారు. తుమ్మడిహట్టి నుంచి మార్చిందే హరీష్ రావని అన్నారు. హరీష్ రావు మీద ఆరోపణలు వచ్చిన పాల సరఫరా, ఫామ్ హౌజ్ గురించి మరుసటి రోజే మాయం అయ్యాయని అన్నారు. ఆనో ట్రబుల్ షూటర్ కాదు...ట్రబుల్ క్రియేటర్ అని ఘాటు విమర్శలు చేశారు. మెగా కాంట్రాక్టర్‌తో పోచంపల్లి మోకిల్లాలో 750 కోట్ల విల్లా ప్రాజెక్టులు చేపట్టారని అన్నారు. ఇవన్ఈన గుర్తించి కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ఈ ఇద్దరిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పార్టీకి కూడా ఇదో హెచ్చరిక అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ, కేసీఆర్ మరో బంధువు అయిన జోగినపల్లి సంతోష్ కుమార్ మీద కూడా కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు గుప్పించారు. సంతోష్ రావు దన దాహానికి అడ్డుఅదుపు లేదు. సిరిసిల్ల ఇసుక లారీ కేసులో దళితులను టార్చర్ చేసింది సంతోష్.. చెడ్డ పేరు మాత్రం కేటీఆర్‌కు ఇచ్చారు. ముందులో మంచింగ్ చేయడానికి ఒకడు ఉండాలి వీడు వాడే అంటూ విమర్శలు గుప్పించారు. సంతోష్‌కు ఎమ్మెల్యే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు. ఇప్పుడు షాట్. ఇది నాకు చెప్పింది పల్లా రాజేశ్వర్ రెడ్డి. 750 కోట్ల విల్లా ప్రాజెక్టు నిర్మాణంలో వీరిద్దరి దోస్తానా ఉంది. నవీన్ రావు ఎమ్మెల్సీకి పదవి ఎలా వచ్చింది.. సంతోష్ వల్లనే అని నవీన్ స్వయంగా చెప్పుకున్నాడు. హరీష్ రావు , సంతోష్ రావులు తలో వర్గం మేంటేయిన్ చేస్తూ కాంగ్రెస్ , బీజేపీలతో కుమ్మక్కు అయి బిఆర్ఎస్ ఓడిపోయేలా చేశారు. చివరకు కెసిఆర్ కామారెడ్డిలో ఓడిపోయేలా చేశారు. హరీష్ రావు మీడియాను మేనేజ్ చేస్తే, రాం అన్న యూట్యూబ్‌ను మేనేజ్ చేస్తారు. రాం అన్నకు చెప్తున్న.. నువ్వు కూడా హరీష్ రావు లాగా నేర్చుకో. కూతురిగా చెప్తున్న వీళ్ళను పార్టీలో ఉంచుకుంటే వీళ్లు మిమ్మల్ని కూడా మింగేస్తారు. వీరు ఇద్దరు మేక వన్నె పులులు అంటూ కెసిఆర్‌ను కవిత హెచ్చరించారు. హరీష్‌రావు ట్రబుల్ షూటర్ కాదని, బబుల్ షూటర్ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన ప్రాణం పోయినా కేసీఆర్‌కు అన్యాయం జరగనివ్వనని స్పష్టం చేశారు. కవిత వేరే పార్టీలో చేరుతుందంటూ జరుగుతుందన్న ప్రచారంపై కూడా ఆమె క్లారిటీ- ఇచ్చారు. తాను ఏ పార్టీలో చేరనని, తనకు ఏ పార్టీతో పనిలేదని స్పష్టం చేశారు. జాగృతి కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడాకే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని అన్నారు. తన 20 ఏళ్ల జీవితాన్ని బీఆర్ఎస్, తెలంగాణ కోసం పనిచేయడానికి వెచ్చించానని, సస్పెన్షన్‌పై మరోసారి ఆలోచించాలని కవిత కోరారు. అయినా తనకు ప్రజలున్నారని, వాళ్ల దగ్గరికే వెళ్తానని చెప్పారు.సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీ-ఆర్‌ను ఓడించేందుకు ప్రత్యర్థులకు హరీష్‌రావు డబ్బు పంపారన్నారు. పోచంపల్లికి మోకిలాలో వందల కోట్ల ప్రాజెక్ట్ వచ్చిందని, హరీష్‌రావు ,సంతోష్ బీఆర్ఎస్‌ను జలగల్లాగా పట్టిపీడిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీతో ఇద్దరూ అంటకాగుతున్నారన్నారు. సంతోష్‌రావు బాధితులు చాలా మంది తనకు ఫోన్ చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ తనపై సస్పెన్షన్ వేటు- వేయడంపై కల్వకుంట్ల కవిత బుధవారం మీడియా ఎదుట స్పందించారు. కలికాలం, కర్మ సిద్ధాంతమంటూ ఆమె ఈ సందర్భంగా వేదాంతంతో కూడిన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో తాను దాదాపు 20 ఏళ్ల పాటు- సేవా చేశానని ఈ సందర్భంగా కవిత గుర్తు చేసుకున్నారు. అయితే తనపై పుకార్లు చేసిన వారు.. చేయించిన వారు అంతకుఅంత అనుభవిస్తారంటూ శాపనార్థాలు పెట్టారు. తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని స్పష్టం చేశారు. ఏదీ ఏమైనా తన ప్రాణం పోయినా కేసీఆర్‌కు మాత్రం అన్యాయం జరగనివ్వనని ఆమె కుండ బద్దలు కొట్టారు.


## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ. **అల్రాబిరు పుల్లా రెడ్డి, తండ్రి లేట్ ఎ. చంద్రారెడ్డి** SRO, మహేశ్వరం వద్ద 1. శ్రీ సామ సుదర్శన్ రెడ్డి తండ్రి లేట్ ఎస్. రాంరెడ్డి 2. శ్రీ సామ ప్రభాకర్ రెడ్డి తండ్రి లేట్ ఎస్. రాంరెడ్డి ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తి షెడ్యూల్‌కు సంబంధించి **శ్రీమతి సామ సరిత భర్త ఎస్. సుదర్శన్ రెడ్డి** తరపున అమలు చేయబడిన ఒరిజినల్ రిజిస్టర్. AGPA (లింక్) డాక్యుమెంట్ నం. **9223/2007** తేదీ: 30-07-2007 ను పోగొట్టుకోవడం జరిగింది. పైన పేర్కొన్న పత్రాలు ఎవరికైనా దొరికితే క్రింద పేర్కొన్న కార్యాలయానికి తెలియజేయవచ్చు / అప్పగించవచ్చు. ఇంకా నా క్లయింట్ షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందాలనుకుంటున్నారు. ఈ లావాదేవీపై ఎవరికైనా ఏదైనా క్లెయిమ్ / ఆసక్తి / వివాదం ఉంటే, ఈ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు కింద సంతకం చేసిన వ్యక్తికి తెలియజేయవచ్చు, అలా చేయకపోతే, తదుపరి క్లెయిమ్‌లు / అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు మరియు నా క్లయింట్ ముందకు సాగుతారు.

**ఆస్తి షెడ్యూల్**

రంగా రెడ్డి జిల్లా, కందుకూరు మండలం, కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని కందుకూరు రెవెన్యూ గ్రామంలో ఉన్న సర్వే నెం.574లోని 393.2 చదరపు గజాలలోని (Ac.0-03 ¼ gts) సమానమైన, **196.6 చదరపు గజాల** విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఓపెన్ ప్లాట్‌లో విభజించబడని వాటా ½ భాగం మరియు పార్శిల్ ఉత్తరం: సామ సుదర్శన్ రెడ్డి & ఎస్. ప్రభాకర్ రెడ్డి భూమి, దక్షిణం: 66'-0'' వెడల్పు రోడ్డు, తూర్పు: సామ ప్రభాకర్ రెడ్డి భూమి, పశ్చిమం: సామ సుదర్శన్ రెడ్డి & ఎస్. ప్రభాకర్ రెడ్డి భూమి.

**సం/- పి. సంతోష్ కుమార్, అడ్వకేట్**
**#1-8-506/2/A/1, అద్నాన్ చాంబర్స్,**
**ప్రకాష్‌నగర్, బేగంపేట్,**
**సికింద్రాబాద్-500016.**
**ఫోన్: 09440067560**


# చైనా ఆయుధ ప్రదర్శన

మొదటిపేజీ తరువాయి..

మూడు భాగాలుగా తరలిస్తారు. అనంతరం ఆ భాగాలను కలిపి ప్రయోగిస్తారు. శత్రుదేశంలోని భూగర్భ లక్ష్యాలను కూడా ఇది ఛేదిస్తుంది. అణు సామర్థ్యంతో కూడిన క్షిపణుల్లో డీఎఫ్-61 కూడా కనిపించింది. దీన్ని మొబైల్ ప్లాట్‌ఫాం నుంచి ప్రయోగించవచ్చు. దీని వివరాలను బయటకు రాలేదు. దీన్ని గత మోడల్ పరిధి 12,000 కిలోమీటర్లకుపైగా ఉండేది. ఇప్పుడు అంతకంటే ఎక్కువ రేంజ్ డీఎఫ్-61కు ఉంది. బహుళ వార్‌హెడ్స్ మోసే సామర్థ్యం దీనికి ఉంటుంది.పరేడ్ సమయంలో హెలికాప్టర్లు ఎగురుతూ 80 సంఖ్య ఆకారంలో కనపడ్డాయి. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన 80వ వార్షికోత్సవానికి గౌరవార్థంగా ఈ సంఖ్యను ఇలా ప్రదర్శించారు. కొత్త క్షిపణులు, డ్రోన్లు, ఇతర ఆధునిక పరికరాలు ఆర్సెనల్‌లో చేరాయి.చైనాలో అణు ఆయుధా నిల్వ ఇప్పటివరకైతే అమెరికా, రష్యా కంటే తక్కువగానే ఉంది. కానీ, వేగంగా పెరుగుతోంది. అమెరికా రక్షణ శాఖ కాంగ్రెసుకు సమర్పించిన వార్షిక నివేదిక ప్రకారం.. చైనా వద్ద ప్రస్తుతం 600కు




పైగా వార్‌హెడ్స్ ఉన్నాయి. 2030 నాటికి 1,000కి పైగా ఉంటాయి. గగన, సముద్ర, భూతలాల నుంచి ప్రయోగించే క్షిపణులను పరేడ్‌లో చూపించారు. మొదటిసారి మూడు వ్యూహాత్మక అణు దళాలను ఒకే చోట చూపించారు. వీటిని ఒకేసారి చూపించడం గమనార్హమని లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ సీనియర్ ఫెలో మియా నోవెన్స్ అన్నారు. "భయపెట్టి దాడి జరగకుండా అడ్డుకోవడం" వంటి వ్యూహాలకు సంబంధించినదే ఈ సైనిక ప్రదర్శన అని మియా నోవెన్స్ తెలిపారు. అమెరికా, దాని మిత్రదేశాలు చైనాపై యుద్ధం చేయాలన్న ఆలోచన చేయకుండా ఉండడానికి డ్రాగన్ కంట్రీ సైనిక శక్తిని ప్రదర్శించిందని అన్నారు. అలాగే, గగన తలం నుంచి ప్రయోగించే జేఎల్-1 దీర్ఘ శ్రేణి క్షిపణి, సముద్రం నుంచి ప్రయోగించే జేఎల్-3 క్షిపణి కూడా కనిపించాయి. ఇవి రెండూ అణు సామర్థ్యంతో ఉన్నాయి.పరేడ్‌లో ఇతర కొత్త క్షిపణులు కూడా కనిపించాయి. ముఖ్యంగా నౌకలపై దాడి చేసే క్షిపణులు ఉన్నాయి. ఆసియా-పసిఫిక్ రక్షణ వ్యూహంలో ఇవి కీలకం. పరేడ్‌లో తొలిసారి వైజె-15, వైజె-17, వైజె-19, వైజె-20 యాంటీ-షిప్ క్షిపణులు కనిపించాయి. ఇవన్నీ దీర్ఘ శ్రేణి సామర్థ్యం కలిగిన హైపర్‌సోనిక్ మిసైళ్లు.


**MANAPPURAM HOME FINANCE LTD.** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
**రిజిస్టర్డ్ కార్యాలయం:** IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
**కార్పొరేట్ కార్యాలయం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. **ఫోన్ నంబర్:** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కోసం)

అయితే, కింద సంతకంకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) కింద **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MAHOFIN)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నిబంధన 9తో సహా సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మరియు దానిపై వడ్డీ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న నిబంధనలలోని *[చట్టం] 9వ నియమంతో చదవబడిన సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని **సింబాలిక్** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు క్రింద పేర్కొన్న విధంగా సంబంధిత ప్రతి ఆస్తికి మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి:

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | అమరగాని సౌజన్య, అమరగాని లింగయ్య, బండారి బాలయ్య /MHL01110026865/ తిరుమల టాలీస్ ఎక్స్ రోడ్ | భీమారం గ్రామం, భీమారం పంచాయతీ, భీమారం మండలం, పి.ఓ. భీమారం ఎస్ఓ, జిల్లా-మంచిర్యాల, తెలంగాణ, పిన్: 504204 వద్ద ఇం.నం. 11-62 (అసెస్‌మెంట్ నం-1068) భూమి విస్తీర్ణం 242.00 చ.గజాలు, ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 240-00 Ftsm & M.tiles ఇల్లు 504-00 యొక్క యావత్తు. తూర్పు-జి.పి రోడ్, పడమర-జి.పి. రోడ్, దక్షిణం-చింతపూడి దుర్గయ్య ఇల్లు, ఉత్తరం- పసుల పోశం ఇల్లు | 09-06-2025 & Rs.427085/- | 30-08-2025 |

తేదీ: 4 సెప్టెంబర్ 2025 | ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్




# కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

మొదటిపేజీ తరువాయి..

అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు- అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72 వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 లక్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పింది. అయినా కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు.. ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం, పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదే కాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు. కాళేశ్వరం, ఫార్ములా రేస్, విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీ-ఆర్ నిప్పులు చెరిగారు. పంచాయతీ ఎన్నికలు అయినా, ఢిల్లీ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కేసీఆర్ నాయకత్వంలో ముందుకు పోవాలి. చిన్నచిన్న సమస్యలు ఉంటాయి.. వాటిని పకక్కన పెట్టాలి. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. ప్రజలు ఇవాళ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటు-న్నారు ఎందుకంటే.. మన మధ్యన ఒక పెద్దాయన ఉంటే ఆయన విలువ తెలియదు. ఆయన ఆ పొజిషన్‌లో లేనప్పుడే తెలుస్తుంది. ఎప్పుడైనా చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుంది. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. ఇవాళ గాడిదులు ఎవరైతే ఉన్నారో వారిని చూసిన తర్వాత కేసీఆర్ విలువ ప్రస్ఫుటంగా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని రైతులు బాధపడుతున్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదు.. చివరకు ఇనుము కూడా ఇవ్వరు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదు. ఇది దండుపాళ్యం బ్యాచ్.. బంగారం ఇచ్చే బ్యాచ్ అసలే కాదు. ఒక్కొక్క వర్గాన్ని చైతన్యవంతం చేసి.. గెలుపు దిశగా పయనించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.


**ICICI Home Finance** | **కార్పొరేట్ ఆఫీస్:** ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా
**బ్రాంచ్ ఆఫీస్:** మొదటి అంతస్తు, యూనిట్ నం.5, శ్రీధర్స్ కృష్ణ టవర్స్, డి.నం. 26-15-27, ఎఫ్ఎఫ్ 5-6 ఇస్కాన్ సిటీ, నెల్లూరు సిటీ-524004

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | దువ్వూరు మృదుల (రుణగ్రహీత) దువ్వూరు వినయ్‌కుమార్ రెడ్డి (సహ-రుణగ్రహీత) Lan No. LHNEL00001349182/ LHNEL00001349639 | గాయత్రి గ్రాండియర్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, లక్ష్మీ నగర్, ఇంటీరియర్, బాలాజీ నగర్, స్టోన్‌హౌస్‌పేట్, నెల్లూరు -524003 వద్ద ఫ్లాట్ నెం. 8, 29 & 10, డి నెం. 1760 దగ్గర, ఎస్ నెం. 806 & 807, సర్వేయర్ నివేదిక ప్రకారం, ఎస్ నెం. 806/1, వార్డ్ నెం. 27-2 నాల్గవ అంతస్తులోని RCC ఫ్లాట్ నెం. 402, యొక్క యావత్తు | రూ. 30,17, 388.00 ఆగస్టు 29, 2025 | రూ. 67,11,, 300/- / రూ. 6,71, 130/- | సెప్టెంబర్ 30, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 07, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | అక్టోబర్ 06, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు అక్టోబర్ 06, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో అక్టోబర్ 06, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ ఇ ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో అక్టోబర్ 06 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.
తేదీ : సెప్టెంబర్ 04, 2025
ప్రదేశం : నెల్లూరు
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106


# 12, 28శాతం రెండు శ్లాబ్‌ల తొలగింపు



మొదటిపేజీ తరువాయి..

12, 28 శాతం శ్లాబ్‌లు తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. 12, 28శాతం రెండు శ్లాబ్‌లను తొలగింపుకు జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేశారు. అదేవిధంగా లగ్జరీ వస్తువులపై 40 శాతం పన్ను విధించేందుకు జీఎస్టీ కౌన్సిల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సామాన్యులకు ఆర్థిక భారం పడకుండా సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. పేద ప్రజలు వాడే వస్తువులపై జీఎస్టీ బాగా తగ్గించామన్నారు. వ్యవసాయ, వైద్య రంగాలకు



ఊరట కలిగించే నిర్ణయాలను ఆమోదం తెలిపినట్లు చెప్పారు. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారని వ్యాఖ్యానించారు. ఈ నెల 22 నుంచి కొత్త జీఎస్టీ విధానం అమల్లోకి రానుంది.ఈ సమావేశంలో 5శాతం, 18శాతం అనే రెండు ప్రధాన జీఎస్టీ శ్లాబ్‌లను ఆమోదించారు. దీంతో పాటు ప్రస్తుతం ఉన్న 12శాతం, 28శాతం శ్లాబ్‌లను పూర్తిగా తొలగించారు. ఈ మార్పుల ద్వారా పన్ను వ్యవస్థను మరింత సరళీకృతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 12 శ్లాబ్‌లో ఉన్న దాదాపు 99శాతం వస్తువులను 5శాతం శ్లాబ్‌కు మార్చారు. 28శాతం శ్లాబ్‌లో ఉన్న చాలా వస్తువులను 18శాతం స్లాబ్‌కు మార్చారు. అంతేకాకుండా కొత్తగా 40శాతం స్లాబ్ తీసుకొచ్చారు. పాన్ మసాలా, పొగాకు వంటి హానికర వస్తువులు, లగ్జరీ కార్ల వంటి వాటిపై 40శాతం పన్ను అమలు చేయనున్నారు. ఎగుమతిదారుల కోసం ఆటోమేటిక్ జీఎస్టీ వాపసు ప్రక్రియకు ఆమోదం తెలిపారు. ఎగుమతిదారుల రిజిస్ట్రేషన్ సమయాన్ని 1 నెల నుండి కేవలం 3 రోజులకు తగ్గించారు. రూ.2,500 వరకు విలువైన వస్త్రాలు, పాదరక్షలపై జీఎస్టీని 5శాతానికి తగ్గించారు. గతంలో వెయ్యి కంటే ఎక్కువ విలువ ఉన్న వస్తువులపై 12శాతం పన్ను ఉండేది. పనీర్, ఖాఖ్రా, చపాతీ, సబ్బు, టూత్‌పేస్ట్, షాంపూ వంటి రోజువారీ వస్తువులపై పన్నును 18శాతం నుండి 5శాతం లేదా 0శాతానికి తగ్గించడంపై చర్చ జరిగింది.సమావేశంలో ప్రతిపక్ష రాష్ట్రాల ఆర్థిక మంత్రులు పరిహారం అంశాన్ని లేవనెత్తారు. జీఎస్టీ అమలు వల్ల రాష్ట్రాలకు జరిగే ఆర్థిక నష్టాన్ని భర్తీ చేయకపోతే పన్ను రేట్లలో మార్పులకు సమ్మతి ఇవ్వబోమని అన్నారు. పాల ఉత్పత్తులైన ప్యాకెట్ పాలు (యూహెచ్‌టీ) ఇకపై పన్ను రహితం కానున్నాయి. ప్రస్తుతం వీటిపై 5 శాతం పన్ను ఉంది. కండెన్స్‌డ్ మిల్క్, వెన్న, నెయ్యి, పనీర్, చీజ్ వంటివి 12 శాతం నుంచి 5 శాతం శ్లాబులోకి రానున్నాయి. పాస్తా, కార్న్‌ఫ్లేక్స్, బిస్కెట్లు, చాక్లెట్లు, డ్రై ఫ్రూట్స్ (బాదం, పిస్తా, జీడిపప్పు), శుద్ధి చేసిన చక్కెర, మిఠాయిలు, కూరగాయల నూనెలు, నమ్కీన్, భుజియా వంటి ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై పన్ను 12-18 శాతం నుంచి కేవలం 5 శాతానికి తగ్గనుంది. మినరల్ వాటర్, ఏరేటెడ్ వాటర్ (చక్కెర లేనివి) కూడా 18 శాతం నుంచి 5 శాతానికి మారనున్నాయి.రైతాంగానికి ఊరటనిస్తూ ఎరువులపై జీఎస్టీని 12/18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. విత్తనాలు, పంట పోషకాలు వంటి ఇతర వ్యవసాయ ఉత్పాదకాలపై కూడా పన్నును 12 శాతం నుంచి 5 శాతానికి హేతుబద్ధీకరించారు.ప్రాణాలను రక్షించే మందులు, కొన్ని వైద్య పరికరాలపై పన్నును 12/18 శాతం నుంచి 5 శాతానికి లేదా కొన్నింటిపై పూర్తిగా సున్నాకు తగ్గించారు. సామాన్యులు వాడే చెప్పులు, దుస్తులపై పన్ను 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గనుంది. టెలివిజన్ లాంటి కొన్ని రకాల ఎలక్ట్రికల్ ఉపకరణాలపై కూడా పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు.సామాన్యులకు ఊరట కల్పిస్తూనే, విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై జీఎస్టీ కౌన్సిల్ కఠినంగా వ్యవహరించింది. పాన్ మసాలా, గుట్కా, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న అధిక జీఎస్టీ రేట్లు, పరిహార సెస్సులు యథాతథంగా కొనసాగుతాయని స్పష్టం చేసింది. అంతేకాకుండా, ఈ ఉత్పత్తుల విలువను ఇకపై లావాదేవీల విలువకు బదులుగా రిటైల్ అమ్మకం ధర (ఆర్ఎస్‌పీ) ఆధారంగా లెక్కిస్తారు. దీనివల్ల పన్ను ఎగవేతకు అడ్డుకట్ట పడుతుంది. ముఖ్యంగా, చక్కెర లేదా ఇతర తీపి పదార్థాలు కలిపిన అన్ని రకాల శీతల పానీయాలపై పన్నును భారీగా పెంచారు. ప్రస్తుతం 28 శాతంగా ఉన్న పన్నును ఏకంగా 40 శాతానికి పెంచుతూ కొత్త శ్లాబును ప్రవేశపెట్టారు. విలాసవంతమైన వస్తువులైన ఖరీదైన కార్లు, ప్రీమియం మద్యం వంటివి కూడా ఈ 40 శాతం పన్ను పరిధిలోకి వస్తాయి. ఈ నిర్ణయాలతో సామాన్యులకు ఉపశమనం కలిగిస్తూనే, హానికరమైన ఉత్పత్తుల వాడకాన్ని నిరుత్సాహపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.


केनरा बैंक Canara Bank (A Government of India Undertaking)
**అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ (ఏఆర్ఎం) II బ్రాంచ్**
**2వ అంతస్తు, సర్కిల్ ఆఫీస్, స్పెన్సర్ టవర్స్, నం.86, ఎం జి రోడ్, బెంగళూరు-560001**
**Email: cb6298@canarabank.com**

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) కింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకానికి నోటీసు

సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(లు)లకు ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాన్ని రికవరీ చేయడానికి **కెనరా బ్యాంక్, ఏఆర్ఎం బ్రాంచ్ II బెంగళూరు** యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడిన సెక్యూర్డ్ క్రెడిటార్లకు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని **24.09.2025**న మధ్యాహ్నం 1.00 గం॥ నుండి మ॥ 3.00 గం॥ల వరకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" "ఉన్నది ఉన్నట్లుగా" ఏదయితే ఉందో అది"** ప్రాతిపదికన విక్రయించడం జరుగుతుంది. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ **డిపాజిట్ క్రింద వివరించడం జరిగింది.**

| రుణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు | అమ్మకపు నోటీసు ప్రకారం మొత్తం లయబిలిటీలు | స్థిరాస్తి వివరణ | వేలం తేదీ & సమయం | రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి) తేదీ | బిడ్ యొక్క ఇంక్రిమెంటల్ విలువ |
|---|---|---|---|---|---|
| **శ్రీ బోడేపూడి వెంకటరమణ** తండ్రి బోడేపూడి కైలాస రావు, డి నం.7-16-272/1-17, 7/5, శ్రీనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. **(2) శ్రీమతి దారపనేని శైలజ, భర్త** బోడేపూడి వెంకటరామన్, డి నెం. 7-16-272/1-17, 7/5 శ్రీనగర్, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522002. | **రూ. 3,82,21,319.38** (రూపాయలు మూడు కోట్ల ఎనభై రెండు లక్షల ఇరవై ఒక్క వేల మూడు వందల పంతొమ్మిది మరియు ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే/-) 01.09.2025 నాటికి మరియు దానిపై మరిన్ని వడ్డీ మరియు ఇతర ఖర్చులు శ్రీ బోడేపూడి వెంకటరమణ నుండి | ఎస్. మేడహళ్లి గ్రామం, సర్జాపుర హోబ్లి, అనేకల్ తాలూకా బెంగళూరు-562125 వద్ద సర్వే నెం. 119/2 రెసిడెన్షియల్ విల్లా విల్లా నెం.C-5, 'అనంత్య విల్లాస్' సూపర్ బిల్టప్ ఏరియా 5121.726 చదరపు అడుగులు | **24.09.2025** మ. 1.00 గం॥ నుండి మ॥ 3.00 గం॥ల వరకు | రిజర్వ్ ధర 4,00,00,000/- **EMD :** Rs. 40,00,000/- **EMD తేదీ : 23.09.2025న లేదా అంతకుముందు** | మల్టిపుల్స్ ఆఫ్ Rs. 1,00,000/- |

**ఇతర నిబంధనలు మరియు షరతులు :**
ఎ. వేలం/బిడ్డింగ్ https://baanknet.com/ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే జరుగుతుంది. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు వివరణాత్మక నిబంధనల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచిస్తున్నాము.
బి. అధీకృత అధికారితో ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చు.
[illegible]

తేదీ: 02.09.2025
ప్రదేశం: బెంగళూరు
సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య

పాలకుర్తి,సెప్టెంబర్ 03 ( సాక్ష్యం న్యూస్):
పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం




మల్లయ్య ముందుకు సాగుతున్నారు. మండల కేంద్రంలోని ఎస్.సి కాలనీకి చెందిన గాదెపాక చిన యాకయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య మంగళవారం పాలకుర్తి లోని మృతుడి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి భార్య మరియమ్మ , కుమారులు అభిషేక్, పుష్పక్, సోదరులు కృష్ణ యాకయ్య, మహేందర్, సుధాకర్ ,ఇతర కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్,భాస్కర్, యాకయ్య, సోమయ్య, గాదెపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని పెంపొందించేందుకే విద్యార్థులకు క్విజ్ పోటీలు

- మండల విద్యాశాఖ అధికారి నర్సయ్య
- ప్రథమ బహుమతి పొందిన సిద్దార్థ విద్యాలయం
- ద్వితీయ బహుమతి పొందిన సుధా పాఠశాల
- తృతీయ బహుమతి పొందిన ప్రగతి విద్య నిలయం

పాలకుర్తి, సెప్టెంబర్ 03( సాక్ష్యం న్యూస్)
మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తా వద్ద గల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గుడివాడ విగ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి



క్విజ్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీలలో పాలకుర్తి మండలానికి చెందిన 13 ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. నిర్వాహకులు నాలుగు రౌండ్లలో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో సిద్ధార్థ విద్యాలయం ప్రథమ బహుమతి రూ.5116లను, సుధా టెక్నో స్కూల్ విద్యార్థులు ద్వితీయ బహుమతి రూ.3116 లను, తృతీయ బహుమతి ప్రగతి విద్యానిలయం రూ. 2116 లను గెలుచుకున్నారు. ఈ మండల స్థాయి క్విజ్ పోటీలకు ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులలో విజ్ఞానాన్ని పెంపొందించేందుకే క్విజ్ పోటీలు, గెలుపు ఓటములు సహజమని అన్నారు. గుడివాడ విగ్నేశ్వర కమిటీ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులతో పాటు గైడ్ టీచర్లు, నిర్వాహకులు, క్విజ్ మాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ సెప్టెంబర్ 3(సాక్ష్యం న్యూస్ ) :
హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య సీఎం సహాయనిధి



చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 6 మంది లబ్ధిదారులకు 3 లక్షల 40 వేల విలువైన చెక్కులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని తెలిపారు. వేలాదిమంది పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం చేరేలా నేను కృషి చేస్తాని ఎంపీ స్పష్టం చేశారు.. సీఎం సహాయనిధి అందేలా కృషి చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారికి లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మద్దిరాల కేతన రెడ్డి -ప్రతిభకు ప్రతీక, సంప్రదాయానికి మేళవింపు

హైదరాబాద్,సెప్టెంబర్3(సాక్ష్యం):
గణేశ చతుర్థి సందర్భంగా మై హోమ్ భూజా వేదికపై కేతన రెడ్డి అద్భుతమైన



కూచిపూడి ప్రదర్శనతో అందరినీ అలరించారు. 'శివోహం– శివోహం' గీతంతో నాట్యరూపంలో ఆమె చూపిన విన్యాసాలు మంత్ర ముగ్ధులను చేశాయి.

సాంప్రదాయాన్ని ఆధునికతతో మేళవిస్తూ, వయసు ప్రతిబంధకం కాదని నిరూపిస్తూ కేతన రెడ్డి తన ప్రతిభతో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. 2023 నుంచి 2025 వరకు కేతన రెడ్డి పలు వేదికలపై అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. బహుళ ప్రాప్స్, నిప్పుకుండలతో, హులా హూప్‌లతో కూడిన క్లిష్ట నృత్య విన్యాసాలను సమర్థంగా ప్రదర్శించగల అరుదైన ప్రతిభాశాలి.

**ముఖ్యమైన అవార్డులు మరియు గుర్తింపులు (2023%-2025)**

1. లాస్య సుందరి బిరుదు
   నాట్యాంజలి నృత్యాలయం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ ప్రదానం
2. జాతీయ పురస్కార్
   తెలుగు సాంస్కృతిక సాహితీ సేవా ట్రస్ట్ (తెలంగాణ సాంస్కృతిక సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ అనుబంధ సంస్థ), హైదరాబాద్, తెలంగాణ
3. నాట్య కళాశ్రీ ప్రతిభా అవార్డు (2024)
   సిరిమువ్వ సోషల్ సర్వీస్ అండ్ ఆర్ట్స్ అకాడమీ, తాడేపల్లిగూడెం, ఆంధ్రప్రదేశ్



4. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం
   2024 నవంబర్ 1న గుర్తింపు
5. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం
   2024 డిసెంబర్

## పత్తి దిగుమతులపై ఎత్తివేసిన పన్నులను పునరుద్ధరించాలి

### ఎస్ కెఎం ఆధ్వర్యంలో ధర్నా

నర్సంపేట సెప్టెంబర్ 3(సాక్ష్యం న్యూస్ ) :
పత్తి దిగుమతులపై ఎత్తివేసిన పన్నులను పునరుద్ధరించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) జిల్లా కన్వీనర్ కుసుంబ బాబురావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చి విదేశీ పెట్టుబడిదారులకు అనుకూలంగా



కుసుంబా బాబురావు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) పిలుపుమేరకు రైతు సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి కార్యాలయ అధికారికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్కేయం డివిజన్ కన్వీనర్ కోరబోయిన కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ధర్నాలో జిల్లా కన్వీనర్ వ్యవహరిస్తూ మన దేశ రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టుకున్నదని ఈ క్రమంలో విదేశీ పత్తి దిగుమతులపై 11శాతం సుంకాలను ఎత్తివేయడం ఆందోళనకరమన్నారు. ఇప్పటికే ఆత్మహత్యలలో పత్తి రైతులు సంఖ్య వేలాదిగా పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగానికి అండగా పండించిన పంటలకు కనీసం మద్దతు ధర కల్పించాల్సింది పోయి కార్పోరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు దళారులకు మార్కెట్ వ్యవస్థను ధారధత్త%శీ% చేసి రైతులు వ్యవసాయం చేయలేని స్థితికి నెట్టివేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా తక్షణమే పత్తి దిగుమతులపై ఎత్తివేసిన సుంకాలను రద్దుచేసి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా పత్తికి కనీస మద్దతు ధరను నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు కనీసం 25 లక్షలు ఎక్స్రేషియా అందించాలని డిమాండ్ చేశారు.
లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఎం డివిజన్ కన్వీనర్ కేశెట్టి సదానందం యు పి ఎన్ ఎం జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి రైతు సంఘం జిల్లా డివిజన్ నాయకులు నాగెల్లి కొమురయ్య అయిత యాకయ్య ఎస్కే అన్వర్ కట్కూరి శ్రీనివాసరెడ్డి కర్నే సాంబయ్య అనుమాల రమేష్ పిట్టల సతీష్ పాత్కాల సుధాకర్ జిలకర సుదర్శన్ నీరటి బాల కొమురు బానోతు సమ్మయ్య గౌరబోయిన అశోక్ వెంకన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం టెండర్ లో గౌడులకు 25 శాతం వాటా ఇవ్వాలి

### మోకుదెబ్బ నాయకులు రమేష్ గౌడ్

**నర్సంపేట సెప్టెంబర్ 3 (సాక్ష్యం న్యూస్ ) :**
కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు 25 శాతం వాటా ఇవ్వాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో బుదవారం మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గౌడ కులస్తులకు మద్యం దుఖాణాలలో 15 శాతం కెటాయించడం జరిగిందన్నారు. కామారెడ్డి లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టోలో గౌడ కులస్తులకు మద్యం దుకాణాల కేటాయింపులో 25 శాతం ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు. కామారెడ్డి లో కాంగ్రెస్ ఇచ్చిన ప్రకారంగా 25 శాతం వాటా డిక్లరేషన్ విస్మరించడం సరికాదన్నారు. మద్యం టెండర్లలో 3 లక్షలు కాకుండా 2 లక్షలు కుదించాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలన్నారు. రెండేళ్లుగా తాటి చెట్ల పైనుంచి పడి చనిపోయిన, గాయపడిన 7 వందల మంది గీత కార్మికులకు పెండింగ్ లో 7 కోట్ల



రూపాయల ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి పింఛన్ మంజూరు చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొమ్మగాని శ్యామ్ సుందర్ గౌడ్ ను మోకుదెబ్బ హన్మకొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. గత రెండేళ్లుగా శ్యామ్ కుమార్ గౌడ్ గౌడ కులస్తులకు చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించిన ట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్,జిల్లా కార్యదర్శి బోడిగే మల్లేశంగౌడ్, మేరుగు మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపంలో సామూహిక కుంకుమార్చన

ఖానాపురం సెప్టెంబర్ 3(సాక్ష్యం న్యూస్ ) :
గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఖానాపురంలో గ్రీన్ స్టార్



యూత్ అద్వర్యంలో నాగఎల్లమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపంలో మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చన (లక్ష్మిపూజ ) ఘనంగా నిర్వహించారు. అర్చకులు నాగరాజు వేదమంత్రోచ్చరణల నడుమ ప్రత్యేక పూజలు చేయించారు. మహిళలు పెద్ద ఎత్తున వచ్చి మహాలక్ష్మి దేవిని ఆరాధించారు. ఇలాంటి ఆధ్యాత్మిక,ధార్మికత, ప్రవృత్తి , సాంస్కృతి, జీవన విధానాలలో మార్పు తీసుకురావాలని అకాంక్షించారు. గణపతికి, గౌరీ లక్ష్మి దేవతలకు దూప దీప నైవేథ్యం సమర్పించారు. పూజ అనంతరం తాండ్ర మంజుల-దీలీప్ కుమార్ అన్నప్రసాద వితరణ చేశారు. పూజ కార్యక్రమంలో రాగం అనూష ,మల్లోజు ఉమారాణి, తాండ్ర మంజుల ,వీరంనేని మాధురి ,బుడిగె మంజుల ,దూపటి రేణుక , దుర్సుసోజు దివ్య ,దుర్సోజు రాణీ , అన్నం రాధ,కాంశెట్టి లక్ష్మీ , కాంశెట్టి ఇంద్రజా , పలువురు మహిళల భక్తులు పాల్గొన్నారు.

## మంచి కర్మలే మంచి ఫలితాలను ఇస్తాయి

### - న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

సదాశివపేట సాక్ష్యం న్యూస్:
సంగారెడ్డి జిల్లా పట్టణంలోని ఐబి ప్రాంగణంలో మెగా పిరమిడ్ ఆవశ్యకత గురించి, ధ్యానం యొక్క విలువల గురించి చలో తిరుపతి ధ్యాన మహా యజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా సదాశివపేట పట్టణం సిద్ధాపూర్ గ్రామంలో స్వాతంత్ర సమరయోధుల ఆశయాల సాధనలో భాగంగా ఏర్పాటు చేసే మెగా పిరమిడ్ క్షేత్రం అక్షరధామ్ లోని స్వామి నారాయణ



దేవస్థాన ఆకృతిలో నిర్మాణం 108 కోట్లతో జరుపబడుతుందని, ఇందుకు శ్రీ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో లక్షమంది జన సమీకరణతో త్వరలో పనులు ప్రారంభం జరుగుతాయని పిరమిడ్ మాస్టర్ల సమక్షంలో వివిధ జిల్లాల నాయకుల సమక్షంలో ప్రజల సమక్షంలో విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సమక్షంలో తెలియజేశారు అదేవిధంగా ఇట్టి క్షేత్రం యొక్క విలువను తెలుసుకునేందుకు సెప్టెంబర్ 16 రోజు నుండి 22 వరకు తిరుపతిలో మహతి ఆడిటోరియంలో ధ్యాన మహా యజ్ఞాలు నిర్వహించబడతాయి ఇట్టి కార్యక్రమాలకు ప్రత్యేక ఆహ్వానం పి ఎస్ ఎస్ యమ్ ఛానల్ డైరెక్టర్ ఆనంద్ ప్రసాద్ పిలుపునిస్తూ ధ్యాన మహా యజ్ఞమే, ప్రపంచ శాంతికి మార్గమని తెలియజేశారు, ఇట్టి మార్గాన్ని యావత్ ప్రపంచంలో ఉన్న జీవరాశులన్నీ అనుసరిస్తే అంతా ధ్యానమయం శాంతి మయం జరుగుతుందని తెలియజేశారు అదేవిధంగా తిరుపతిలో జరగబోయే కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా ప్రజలందరూ పేరుపేరునా పాల్గొనాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ సాయ గౌడ్, వికారాబాద్ కాంటెస్ట్ ఎమ్మెల్యే రామ్ రాజ్, నర్సాపూర్ లక్ష్మి పిరమిడ్ వ్యవస్థాపకులు బి సత్యనారాయణ మాస్టర్, పి ఎస్ ఎస్ ఎమ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సంగమేశ్వర్ మాస్టర్ గ, ఉ పాధ్యక్షులు శ్రీనివాస్ మాస్టర్ వివిధ జిల్లాల నాయకులు, ప్రజలు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఎంపీఓ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 03( సాక్ష్యం న్యూస్ )
ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ జీతాలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన చేసి వినతి పత్రం ఇవ్వడానికి వెళు



_ంటే ఎంపీడీవో సత్తయ్య ఎంపీఓ సుభాష్ లు బయటకు వచ్చి దళిత కార్మికులపై మీకు ఏం పని లేదా పనిచేయమంటే ఇట్లా వచ్చి ఎవలు ధర్నా చేయమన్నారు మీకు ఎవలు రమ్మన్నారు అంటూ మహిళా కార్మికుల పట్ల రండ ముండలు అంటూ ఇష్టానుసారంగా మాట్లాడడం మెట్ల మీద నుండి గెంటి వేయడం జరిగింది ఇలా దళిత కార్మికుల పట్ల దురుసుగా వ్యవహరించిన ఎంపీడీవో, ఎంపీఓ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్సై, సిఐ గార్లలతో మాట్లాడి కేసు పెట్టడం జరిగింది వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల జిల్లా మొత్తం ఉద్యమాలు చేస్తామని అన్నారు. సిఐటియు డివిజన్ నాయకులు గణపతి మండల బాధ్యులు సతీష్ గ్రామ పంచాయితీ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగమ్మ,సిద్ధిరామ్, రత్నమ్మ,లక్ష్మి,ప్రేమల,రాజు, ఏశప్ప, శివరామ్,మారుతి, శంకర్,అనుషమ్మ,సంగీత,తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య సన్నిధిలో అక్షరాభ్యాసం

నర్సంపేట ( సాక్ష్యం న్యూస్ ) :
నర్సంపేట పట్టణంలోని ప్రగతి నగర్ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం గణపతి మండపంలో సరస్వతి అక్షర అభ్యాసం ఘనంగా కొనసాగించారు. ఈసందర్భంగా ప్రగతి నగర్ ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు గిరబోయిన సురేష్ మాట్లాడుతూ .. గత 15 సంవత్సరాల నుండి స్వామివారికి



భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని ఈ ఏడాది స్వామివారికి 108 నైవేద్యాలు, గరిక పూజ, శాకాంబరి అలంకరణ, మహా అన్న ప్రసరణ, క మహాగణ పతి సమక్షంలో సరస్వతి అక్షర అభ్యాసం నిర్వహించామన్నారు. ప్రగతి నగర్ గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న భక్తులకి శ్రీ మహాగణపతి కృప కలుగజేస్తూ తమ కోరికలను నెరవేరుస్తారని నమ్మకంతో.. చుట్టుపక్కల కాలనీవాసులతోపాటు ఇతర ప్రాంతాల నుండి తమ గణపతి వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటారని తెలిపారు. గత 15 సంవత్సరాలలో ప్రభుత్వ ఉద్యోగం, సొతం గా ఇంటి నిర్మాణం, తమ పిల్లలు విదేశాలకు, ఉన్నత చదువులో ప్రథమ స్థానం సాధించి మంచి పేరు ప్రతిష్టలు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు.. ముత్యాల కమల్, గొర్రె రాకేష్, గొర్రె మహేష్, కాటబోయిన స్వామి, గిరబోయిన స్వామి, మహిళా కమిటీ సభ్యులు ముత్యాలు సుశీల, పల్లవి, గొర్రె దివ్య, కాటబోయిన అనిత, కుంట వజ్రమ్మ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన

– అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న
– మరిపెడ పద్మశాలి సేవా సంఘం కమిటీ సభ్యులు




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో మరిపెడ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మరిపెడ పద్మశాలి సేవా సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దేవరశెట్టి కృష్ణమూర్తి, కోమటి వీరన్న, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, దేవరశెట్టి వెంకన్న, తుమ్మ సత్యం, గూడూరు శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీశైలం, వెల్లే శంకర్, హరికృష్ణ, దేవరశెట్టి కృష్ణ, దేవరశెట్టి లక్ష్మయ్య, దేవరశెట్టి జనార్ధన్, బోడ భాస్కర్, తుమ్మ ఉప్పలయ్య, బుదారపు శ్రీను, రామచంద్రం, పెండం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ మున్సిపాలిటీలో పన్నులను వసూలు చేయడమే కాదు పనులు కూడా చేయాలి

– సిపిఎం పార్టీ నాయకులు బాణాల రాజన్న




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో పన్నులను వసూలు చేయడమే కాదు పనులు కూడా సక్రమంగా చేయాలి అని సిపిఎం పార్టీ నాయకులు బాణాల రాజన్న అన్నారు. అనంతరం విలేకరుల సమావేశాల్లో మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రామ విలాస్ బజార్ రోడ్డు నిర్మాణం చేయడంలో గత మూడు సంవత్సరాల నుండి ఇంతవరకు పూర్తి చేయలేదు అందువలన రోడ్డు గుంతల మాయంగా తయారయింది రామ విలాస్ బజారు వ్యాపార కేంద్రంగా అంతేకాకుండా ప్రభుత్వ మోడల్ స్కూల్ దామోదర్ రెడ్డి కాలేజీ ప్రవేట్ స్కూల్ వేలాది మంది పిల్లలు ప్రజలు నడుస్తున్న రాణి తెలిసిన రోడ్డు నిర్మాణం వృత్తి కాలేదు ఇప్పటికైనా మున్సిపాలిటీ కమిషనర్ మున్సిపాలిటీ ఆఫీసర్లు దాన్ని స్పందించి వేగవంతం చేయాలని మరి ఇక్కడ మున్సిపాలిటీ పూల బజార్, సేవా నగర్, ప్రభుత్వ గవర్నమెంటు హాస్పిటల్, సర్వే చేయించి రోడ్ల నిర్మాణం చేపట్టకపోతే మున్సిపాలిటీ ప్రజలను సమీకరించి మున్సిపాలిటీ ఆఫీసులో ముందు దశల వారి పోరాటం చేస్తామని సిపిఎం నాయకులు బాణాలు రాజన్న హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తాటికొండ అనంత చారి దొంతు సోమన్న బాణాల ఎల్లయ్య మాలి బాలాజీ మాలి ప్రతాప్ సింగ్ మునావర్ నాగేశ్వరావు మాలి రామ్ సింగ్ హెూషన్నా థ్ మోత్కూరి రమేష్ రాజు మాలి సుశీల ఎస్.కె మీరా సాబ్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు

## గురుకుల పాటశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3, (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గుమ్ముడూరు లోని మహాత్మా జ్యోతిబాపులే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాటశాల (బాలురు)ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులు, వంటగదిని ఆయన పరిశీలించారు. వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం పరిశుభ్రమమైన వేడి ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాటాలు భోదించాలని అన్నారు. షెడ్యూల్ వారిగా సిలబస్ పూర్తి చేయాలని, పూర్తి అయిన పాట్యమ్శాలపై విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా తరగతి గదిలోని విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల హాస్టల్ గదులను పరిశీలించి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ తనిఖీ లో గురుకుల పాటశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## నిద్ర హారాలు మానేసి "క్యూ" కట్టిన రైతులు

– యూరియా కోసం తప్పని తిప్పలు




**ఖానాపురం సెప్టెంబర్ 3(సాక్ష్యం న్యూస్) :** నిద్ర హారాలు మానేసి యురియా కోసం ముందస్తుగా బుధవారం రాత్రి నుంచే రైతులు ,రైతు కుటుంబ సభ్యులు లైన్ కట్టారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట సోసైటీ వద్ద ,అలాగే చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో బుధవారం రాత్రి నుంచే లైన్ కట్టారు. యూరియా వస్తుందని తెలిసి ముందస్తుగా రైతులు, రైతు కుటుంబ సభ్యులతో కలిసి దుప్పట్లతో వచ్చి పడి గాపులు కాస్తున్నారు. సాగుచేసిన పంటకు అదునుకు యూరియా అందక రైతులు అవస్థలు పడుతున్నారు. యూరియా కోసం నిత్యం పలు చోట్ల ఆందోళనలు చేస్తున్నారు. యూరియా కోసం రైతు పడుతున్న పాట్లకు పాలకులు పట్టించుకోవడంలేదని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కమ్మర్‌పల్లి ఎస్ఐకి సన్మానం



**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 3 (సాక్ష్యం న్యూస్)** గతంలో సిఎం కప్ స్పోర్ట్స్, విజేతలకు మెమొంటోలు, షీల్డు లను తాను స్వంతం గా అందజేసి ఆనాటి ముగింపు కార్యక్రమం రాకపోవడం తో బుధవారం రోజున కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జరిగిన టీ ల్ మ్, కార్యక్రమం లో అవకాశం లభించినందున ఎస్ ఐ అనిల్ రెడ్డీకి మెమొంటోళ్లు షీల్డు స్పాన్సర్షిప్ చేసినందుకు అభినందిస్తూ సన్మానము చేశారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక మండల విద్యాధికారి ఆంధ్రయ్య, తాసిల్దారు ప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాస్, మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిపి కార్మికులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎనర్జీ డ్రింక్ పంపిణీ




**బీర్కూర్ సెప్టెంబర్ 3 (సాక్ష్యం న్యూస్)** బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల పనిని దృష్టిలో ఉంచుకుని వారికి ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలే రమేష్ ,జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్ , సీనియర్ లయన్స్ సభ్యులు కిశోర్ ,మురళీ సెట్ ,లయన్ కార్తీక్ పటేల్ , గ్రామ సెక్రటరీ శ్రీనివాస్ , గ్రామ పెద్దలు బాబురావు ,అత్మరం , అట్కరి కృష్ణా ,తోట మాణిక్ మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రేంజర్ల అనిల్ కుమార్



**బీర్కూర్ సెప్టెంబర్ 3 (సాక్ష్యం న్యూస్)** బీర్కూరు మండలంలోని బరంగేడిగి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో బాధపడుతూ చనిపోయిన గైని మారుతి కుటుంబాన్ని బరంగేడిగి గ్రామానికి చెందిన నాయకులు రేంజర్ల అనిల్ పరామర్శించి.. రెంజర్ల అనిల్ కుమార్కుమార్ తన స్నేహితుల లక్కపల్లీ శ్రీను, మనోజ్ దేశాయ్, సంగమేశ్వర్, అశోక్, అనిల్, హన్మాండ్లు, బీరుగొండా, సురేష్) సహకారంతో 5000వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## అలీసాగర్ రిజర్వాయర్ ద్వారా దిగువకు నీటి విడుదల



**ఎడపల్లి సెప్టెంబర్ 3 (సాక్ష్యం న్యూస్)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం తానాకాలన్ గ్రామ రెవెన్యూ శివారులో గల అలీసాగర్ రిజర్వాయర్ ఒక గేటును బుధవారం సాయంత్రం ఎత్తి వేసినట్లు నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది తెలిపారు. కళ్యాణి, సింగీతం ప్రాజెక్టుల ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టు కు నీటిని వదలడంతో నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా ఆలీసాగర్ రిజర్వులోకి నీటిని విడుదల చేశారు.ఇప్పటికే అలీసాగర్ రిజర్వాయర్ నిండుకుండలా ఉండటంతో అప్రమత్తమైన నీటిపారుదల శాఖ అధికారులు అలీసాగర్ రిజర్వాయర్ ఒక గేటును ఎత్తివేసి దిగువ ప్రాంతానికి నీటిని వదిలినట్లు అధికారులు, సిబ్బంది వెల్లడించారు. ఇటీవల కురిసిన భారీ వర్షపు, వరద ఎగువప్రాంతం నుండి నిజాంసాగర్ కాలువ ద్వారా ఆలీ సాగర్ రిజర్వులోకి చేరుకోవడంతో 200 క్యూసెక్కుల నీటిని ఒక గేటు ద్వారా విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు.

## ఎల్లాపూర్ తండా వరద బాధితులకు శ్రీ రామసేవా సమితి సాయం




**రాజంపేట సెప్టెంబర్ 3 (సాక్ష్యం న్యూస్)** ఇటీవల భారీ వర్షాల బీభత్సంతో వరద ముప్పు ఎదుర్కొన్న రాజంపేట మండలంలోని ఎల్లాపూర్ తండా గిరిజన లంబాడి కుటుంబాలకు సహాయంగా శ్రీ రామసేవా సమితి (స్వచ్ఛంద సేవా సంస్థ) ఆధ్వర్యంలో నిత్యావసరాల సరకుల పంపిణీ జరిగింది. మొత్తం 175 కుటుంబాలకు బియ్యం, కిరాణా తదితర అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ సహాయం విలువ సుమారు రూ.1,05,000/-గా అంచనా వేయబడింది. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సమితి సభ్యులు గందె నర్సింలు, శెనిశెట్టి శ్రీనివాస్, ఉప్పల గిరిధర్, లాబిశెట్టి కిషన్, బోందుగుల ప్రభాకర్, బుచ్చయ్య, తాటిపల్లి సునీల్ (కుబ్బి), గౌరీ శంకర్, పప్పుల శ్రీనివాస్, అడ్డగుల ఆశోక్, మామిడి శ్రీనివాస్, మోట్కురి శ్రీనివాస్, యేల్లాంకి కృష్ణ, ప్రసాద్, లాబిశేట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపీడీవో బాల్ కిషన్, తాండా పెద్దమనుషులు కూడా హాజరై బాధిత కుటుంబాలకు మద్దతుగా నిలిచారు.

## రాజంపేట, శివాయిపల్లి రహదారిపై వాగు వద్ద శాశ్వత బ్రిడ్జి నిర్మించాలని రైతుల డిమాండ్



**రాజంపేట సెప్టెంబర్ 3 (సాక్ష్యం న్యూస్)** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రాజంపేట%–%శివాయిపల్లి రహదారి వద్ద వంతెనలో కచరా పేరుకుపోవడంతో వరదనీరు పొలాల్లోకి చేరి పంటలకు తీవ్ర నష్టం కలిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తులు ఉప్మ కోసం పైపుల వద్ద చెట్లు, రాళ్లు అడ్డం పెట్టడంతో వాగు నీరు నిలిచిపోయి, ఒత్తిడితో వరదనీరు పంటలను ముంచెత్తిందని వారు వాపోయారు. ఈ సమస్యపై తహసిల్దార్‌కు సమాచారం ఇచ్చినా, సంబంధిత శాఖ అధికారులు మాత్రమే పరిశీలిస్తారని సమాధానం ఇచ్చారన్నారు. మూడు రోజులపాటు తమ పొలాల వద్దకు వెళ్లలేకపోయామని, మూగజీవాలు మేత%–%నీరు లేక ఇబ్బందులు పడుతున్నాయని రైతులు వివరించారు. పంట నష్టానికి తక్షణమే పరిహారం చెల్లించడం తో పాటు వాగు వద్ద శాశ్వత బ్రిడ్జి (ఫ్లైఓవర్) నిర్మించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మించి రక్షణ కల్పించాలని రైతులు మహమ్మద్ ఇర్షాద్ హలీ, ముక్తార్ అలీ, దాగ్గారి ప్రశాంత్, మంద రాజు, మహమ్మద్ ఘోరీ, బాలరాజు, బలరాము, తదితరులు కోరుతున్నారు.

## గాంధారి పోడు రైతుల రాస్తారోకో




**గాంధారి సెప్టెంబర్ 3 (సాక్ష్యం న్యూస్)** గాంధారి మండల కేంద్రంలో సోమవారం రోజు పోడు భూమి పట్టాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు మోతిరాం నాయక్, కార్యదర్శి ప్రకాశ్ నాయక్, అఖిలపక్ష నాయకులు శంకర్ నాయక్, రవీందర్ నాయక్, బి.శంకర్ నాయక్, దేవి నాయక్, వసంత్ నాయక్, అమర్ సింగ్ నాయక్, గణేష్ నాయక్, సంతోష్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "ఆరు నెలలుగా బ్యాంకుల చుట్టూ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. పంట పెట్టుబడి కోసం రైతులు దళారుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకుని నష్టపోతున్నారు. అయినప్పటికీ బ్యాంక్ అధికారులు పట్టించుకోవడం లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరువాత వారు బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై బ్యాంక్ మేనేజర్ వారం రోజుల్లోనే రుణాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఒకవేళ వారంలోపు రుణాలు మంజూరు కాకపోతే కామారెడ్డి జిల్లా కలెక్టర్‌ను దిగ్భంధిస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ ధర్నాలో పెద్ద ఎత్తున పోడు రైతులు, కూలీలు పాల్గొని తమ ఆందోళనకు మద్దతు తెలిపారు.

## నేరల్ తాండాలో మార్మోగిన అన్నదాన మహొత్సవం



**గాంధారి సెప్టెంబర్ 3 (సాక్ష్యం న్యూస్)** గాంధారి మండలంలోని నేరల్ తాండాలో బుధవారం రోజు గణేష్ ఆజాద్ యూత్ యువసేన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. వేద బ్రాహ్మణుల పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమాన్ని రాష్ట్ర లబానా సంఘం అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చంద నాయక్, మాజీ జడ్పీటీసీ శంకర్ నాయక్, ఏఎస్ఐ ప్రకాష్, మాజీ ఎంపీపీ దసరాత్ నాయక్, మాజీ సర్పంచ్ ప్రకాష్, డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ, డీలర్ నానక్ సింగ్, యువసేన అధ్యక్షుడు/మాజీ ఉప సర్పంచ్ బస్సి నర్సింగ్, ఖేల్ ఖుద్ కమిటీ బస్సి నర్సింగ్, ప్రధాన కార్యదర్శి/ఆర్మీ బస్సి రమేష్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## ఎస్టీ జాబితా నుంచి తొలగించాలానడం సరికాదు

– ఏఐబిఎస్ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్



**సదాశివనగర్ సెప్టెంబర్ 3 (సాక్ష్యం న్యూస్)** బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కొంతమంది ఆదివాసీ నాయకులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం సరికాదని సదాశివనగర్ మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి మాలోత్ విజయకుమార్ పేర్కొన్నారు. బుధవారం అయన మాట్లాడుతూ.. ఆదివాసి నాయకులు స్వలాభం కోసం గిరిజనుల మధ్య తగాదాలు పెట్టొద్దని సూచించారు. బంజారా నాయకుల మీద చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని కోరారు. బంజారాలు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ ఏఐబిఎస్ ప్రధాన కార్యదర్శి రమేష్, మండల సలహాదారుడు ప్రేమ్ కుమార్, నాయకులు రమేష్ ఉన్నారు.

## నెలాఖరుకు నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి

### వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం

అమరావతి,సెప్టెంబర్3(సాక్ష్యం): రాష్ట్రంలో రైతులు పండించిన నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరుకు నల్ల బర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి అవ్వాలని మార్క్ ఫెడ్ అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో పొగాకు, ప్రత్తి కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతు శ్రమ వృథా కాకుండా, మార్కెట్లో సమయానికి పంట కొనుగోళ్లు జరిగేలా ప్రభుత్వ యంత్రాంగం కట్టు-దిట్టమైన చర్యలు తీసుకుంటోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. రైతు ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకుంటు-న్నామని తెలిపారు. వాణిజ్య కేంద్రాల్లో ఎటు-వంటి అవినీతి, ఇబ్బందులు చోటు-చేసుకోకుండా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించామని, రైతు శ్రేయస్సే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో నల్లబర్లీ పొగాకును 80 మిలియన్ కిలోలు పండించటం జరిగిందని, ఇప్పటివరకు 22 కంపెనీలు 40 మిలియన్ కిలోలు కొన్నారని, అదే విధంగా 15 మిలియన్ కిలోలు ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 55 మిలియన్ కిలోలు కొనడంతో ఇంకా 20 మిలియన్ కిలోలు ప్రయివేట్ కంపెనీ వారు అత్యవసరంగా ఈ నెల చివరి లోగా కొనాలని ఆదేశించారు. మిగిలిన 5 కిలోలు మార్క్ ఫెడ్ కొనుగోలు చేస్తుందన్నారు. 2025-26 రబి సీజన్ లో నల్లబెర్లి పొగాకు ను ఎవరు పండించకూడదని ఇందుకోసం 740 జీవో విడుదల చేసామన్నారు. కంపెనీలతో ఎంఓయిలు చేసుకున్న రైతులు మాత్రమే తెల్ల బర్లీ పోగాకును పండించాలని అన్నారు. నల్ల బర్లీ పంటను వేయకుండా రైతులు శనగలు, మినుములు, పెసలు, జొన్నలు, మొక్కజొన్న వంటి పంటలను వేయాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో ప్రత్తి సాధారణ సాగు విస్తీర్ణం 5.28 లక్షల హెక్టార్లు కాగా 4.02 లక్షల హెక్టార్లలో పంట సాగు చేయబడిందని మరియు దాదాపు 7.12 లక్షల మెట్రిక్ టన్నుల ప్రత్తి దిగుబడి అంచనా వేశామన్నారు. ??ఖరీఫ్ సీజన్లో పండినటువంటి ప్రత్తి పంటను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కనీస మద్దతు ధర కలిగేలా రైతుల వద్ద ప్రత్తిని కొనుగోలు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అక్టోబర్ 1 నాటికి సిసిఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేయాలని ఇందుకోసం తగిన చర్యలను చేయాలని అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

## లిడ్ క్యాప్ భూములకు రక్షణ

### అధికారులకు మంత్రి డోలా ఆదేశం

అమరావతి,సెప్టెంబర్3(సాక్ష్యం): లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడంతోపాటు- వాటిని పీ.పీ.పీ మోడల్ లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో లిడ్ క్యాప్ పై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సమీక్షలో తిరుపతి, విజయవాడలో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణంపై మంత్రికి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తిరుపతి ఎస్వీ ఆటో నగర్ లోని 4.5 ఎకరాలు, విజయవాడ ఆటో నగర్ లో 1 ఎకరా లిడ్ క్యాప్ స&థలాల్లో మల్టీ పర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేసే అంశంపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి విధి, విధానాలు రూపొందిస్తామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ సమీక్షలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ ఎం. ఎం. నాయక్, లిడ్ క్యాప్ ఎండీ ప్రసన్న వెంకటేష్, ఈడీ టీ-వీఎస్ ప్రసాదరావు,సునీల్ రాజ్ కుమార్, లిడ్ క్యాప్ మేనేజన్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు సకాలంలో రేషన్ పంపిణీ

ఏలూరు,సెప్టెంబర్3(సాక్ష్యం): ప్రాజెక్ట్ స్థాయిలో అంగన్వాడి కార్యకర్తలు, లబ్దిదారులకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, సకాలంలో డెలివరీ మరియు జవాబు దారీతనం ఉండేలా చూడాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ , సిడిపివోలను జాయింట్ కలెక్టరు ఆదేశించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం బాల సంజీవని కార్యక్రమాలపై జిల్లా స్థాయి ,ఐ.టి.డి.ఏ. స్థాయి మానిటరింగ్ అండ్ రివ్యూ కమిటీ- సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్, జాయింట్ కలెక్టర్ చాంబర్ లో నందు జాయింట్ కలెక్టర్ , ఎస్ఎన్పి కమిటీ- చైర్ పర్సన్ పి.దాత్రిరెడ్డి వారి అధ్యక్షతన జరిగింది. గుడ్లు, కిట్లు, పాల సరఫరా స్థితి,నాణ్యతనను సమీక్షించారు. ప్రతీ నెలా గుడ్లు, బాల సంజీవని కిట్లు- మరియు పాల మూడు గోడౌన్ లను పి.డి., మరియు సి.డి.పి.ఓ.లు సందర్శించి, సందర్శన రిమార్కులను గోడౌన్ నందు ఉంచిన రిజిష్టర్ నందు నమోదు చేయాలన్నారు. సరఫరా చేయబడిన కోడిగుడ్ల కలర్ స్టాంపింగ్ కలిగి ఉండాలని, సాంద్రత, తాజాదనం తెలుసుకొనుటకు కోడిగుడ్లను నీటిలో వేసి నాయిడ నిర్ధారించాలన్నారు.

# సొంతంగా ఆదాయ వనరులపై దృష్టి

**స్థానిక సంస్థల బలోపేతానికిచర్యలు**

**ఆదాయాల ఆధారంగా కేటగిరీలుగా విభజన**

**5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులతో చంద్రబాబు**

అమరావతి,సెప్టెంబర్3(సాక్ష్యం): స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు- సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ పక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక-ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'పంచాయతీల అభివృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి. పంచాయతీల నిర్వహణకు ఏ మేరకు అవసరాలు ఉన్నాయో గుర్తించాలి. ఈ పక్రియను పూర్తి చేస్తే ఏ విధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏ విధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొందించడానికి వీలు కలుగుతుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదో అనే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదే విధంగా పట్టణ స్థానిక సంస్థలనూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు-, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధులను కొంత మేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే, వనరులు తక్కువగా ఉండి... సామాజికంగా వెనకబడి ఉన్న స్థానిక సంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇదే సమయంలో స్థానిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలి. నిధులు తీసుకోవడంతో పాటు-, వాటిని సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టు-కుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి. స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించే వారు సమర్థ వంతంగా పని చేస్తే... ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆర్థిక సంవత్సరం చివరికి పంచాయతీల్లో నూ, పట్టణాభివృద్ధి సంస్థల్లోనూ ఆడిటింగ్ పూర్తి చేయాలని అన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో స్థానిక సంస్థలు ఆస్తి పన్నుల వసూళ్లు ఎంత జరిగాయి...? ఇంకెంత బకాయిలు ఉన్నాయో...? లెక్కలు తేల్చాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలు చెల్లించే పన్నుల వివరాలు ప్రతీది ఆన్‌లైన్ చేయాలని నిర్దేశిరచారు. గ్రామాల్లో పౌల్ట్రీ పరిశ్రమలకు సంబంధించిన వివిధ అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలకు, పౌల్ట్రీ పరిశ్రమలకు ఇబ్బందిలేని విధానాన్ని తీసుకురావాలన్నారు. ఆర్థికంగా రాష్ట్రం కొన్ని సవాళ్లు ఎదుర్కొంటోందని 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవత్సరాన్ని పరిశీలిస్తే రాష్ట్ర సొంత ఆదాయం కన్నా జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులకు ఖర్చు పెట్టే మొత్తం 111 శాతంగా ఉందని వెల్లడించింది. అంతేకాకుండా... రాజధాని నిర్మాణం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు వంటి లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. 2025-26 నుంచి 2029-30 వరకు పంచాయతీరాజ్ సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.7,033 కోట్లు- ఉంటు-ందని ఆర్థిక సంఘం లెక్క తేల్చింది. అలాగే ఇదే కాలానికి పట్టణ స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.2,016 కోట్లు-గా ఉంది. అలాగే ఆస్తి పన్నుల డిమాండ్-కలెక్షన్ మధ్య భారీ వ్యత్యాసం ఉందని చెప్పింది. జూన్ 2024 వరకు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులు రూ.5,851.58 కోట్లు- ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు వివిధ రూపాల్లో నిధుల సమీకరణ రూ.2,617 కోట్లు-గా ఉంది. ఇందులో అత్యధికంగా సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ అందిస్తున్న గ్రాంట్స్ రూపంలోనే ఉన్నాయి. ఆ తర్వాత ఆస్తి పన్నులతో ఎక్కువ నిధులు సమకూరుతున్నాయి. పంచాయతీరాజ్ సిబ్బందికి ఏటా జీతాల రూపంలో రూ.393.77 కోట్లు-, మున్సిపల్ సిబ్బందికి రూ.1,672.45 కోట్లు- ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్ర 5వ ఆర్థిక సంఘం ఛైర్ పర్సన్ రత్నకుమారి, సభ్యులు ప్రసాదరావు, కృపారావు సహ ఆర్థిక, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఓటేస్తే భవిష్యత్‌కు గ్యారెంటీ అన్నారు

**యూరియా బస్తా కూడా ఇవ్వలేక పోతున్నారు**

**రెండేళ్లుగా రైతులకు వరుస ఎరువుల కష్టాలు**

**ఉల్లి ధరలు పతనమైనా పట్టించుకోవడం లేదు**

**మార్కెట్ స్థిరీకరణ డబ్బులు ఏం చేశారు**

**ఎక్స్ వేదికగా జగన్ విమర్శలు**

అమరావతి,సెప్టెంబర్3(సాక్ష్యం): చంద్రబాబూ.. మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ- అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు.. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కొరత, రైతుల అవస్థలపై ఆయన ట్వీట్ చేస్తూ.. చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు- రైతులకు ఎరువుల కష్టాలే. బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు? మరో వైపు తాజాగా ఉల్లి, చీనీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబో మంటున్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా మీలో కనీసం చలనం లేదు చంద్రబాబూ? అన్నారు. ఏటా ఏ సీజన్‌లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగవుతాయి, ఎరువులు ఎంత పంపిణీ చేయాలన్నదానిపై ప్రతిఏటా ప్రభుత్వంలో జరిగే కసరత్తే కదా. మరి యూరియా సమస్య ఎందుకు వచ్చింది? ఐదేళ్ల మా పాలనలో ఇలాంటి సమస్య ఎప్పుడూ లేదన్నది వాస్తవం కాదా? ఇవాళ మీరు వైఫల్యం చెందారంటే ప్రభుత్వం అనేది సరిగ్గా పనిచేయడంలేదనే కదా అర్థం' అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. ప్రభుత్వం నుంచి కిందకు వెళ్లిన ఎరువులను మీ పార్టీ నాయకులే దారి మళ్లించి అధిక ధరకు అమ్ముకుంటు-న్నారు. మరో వైపు ప్రైవేటు- వ్యాపారులు నల్లబజారుకు తరలించి, వాటిని బ్లాక్ చేసి, బస్తా యూరియా రేటు- రూ.267లు అయితే, దీనికి మరో రూ.200లు అధికంగా అమ్ముకుంటు-న్నారు. అక్రమ నిల్వలపై తనిఖీల్లేవు, ఎవ్వరిమీదా చర్యల్లేవు. ఆఈ÷ాలకు, ఇఔలకు సరైన కేటాయింపులు లేవు. దీనికి కారకులు మీరేకదా చంద్రబాబూ.. మా హయాంలో ఆర్‌బికెల 12 లక్షల టన్నుల ఎరువులను రైతుల వద్దకే స్లపైచేశాం. మార్కెట్ రేటు- కన్నా రూ.50ల తక్కువ రేటుకు రైతుకు అందించగలిగాం. మీరెందుకు ఆపని చేయలేకపోతున్నారు చంద్రబాబుగారూ? ఎందుకంటే బ్లాక్ మార్కెట్‌ల నుంచి మీ కొచ్చే కమిషన్లకోసం కాదా?అన్నారు. మరో వైపు పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతులు లబోదిబోమంటున్నారు. వరుసగా పంటల ధరలు పతనమవుతున్నా, ఈ రెండేళ్లలో వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, చీనీ, కోకో, పొగాకు ధరలు పడిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా, చిత్తశుద్ధితో ఏరోజూ రైతును ఆదుకోలేదు. క్వింటా ఉల్లి సగటున క్వింటాలుకు రూ.400-500లకు క్షీణించినా పట్టించుకునే నాథుడే లేడు. మరోవైపు ఇదే ఉల్లిని బహిరంగ మార్కెట్లో కిలో రూ.35లకు పైగా అమ్ముతున్నారు. మా ప్రభుత్వ హయాంలో ఉల్లి క్వింటా రూ.4వేల నుంచి రూ.12వేలు అమ్ముడయ్యేది. అంటే కేజీ రూ.40 నుంచి, రూ.120 దాకా రైతులు అమ్ముకున్నారు. ధరలు పతనమైనప్పుడు మా హయాంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని గిట్టు-బాటు- ధరలు కల్పించింది. మా ఐదేళ్ల కాలంలో, రైతులకు ఇలాంటి కష్టకాలం వచ్చినప్పుడు, 9,025 టన్నులను ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు తోడుగా నిలబడ్డాం. చీనీ ధర కూడా ఇప్పుడు మీ హయాంలో పడిపోయి టన్ను రూ.6వేల నుంచి రూ.12వేలు మాత్రమే పలుకుతోంది. మా హయాంలో టన్నుకు కనిష్టంగా రూ.30 వేలు, గరిష్టంగా రూ.1లక్ష ధర రైతులకు లభించింది. కోవిడ్‌లాంటి మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసిన సమయంలో రైతుల వద్ద చీనీ పంట ఉండిపోతే, ప్రభుత్వమే కొనుగోలు చేసి, ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టి ఒక ప్రభుత్వంగా రైతులను ఆదుకోవడానికి అన్నిరకాలుగా చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు ఇంత సంక్షోభం వచ్చినా చంద్రబాబుగారూ మీరు పట్టించుకోవడంలేదు. నిద్ర నటించేవాళ్లని ఎవరైనా లేపగలరా?' అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మేం ఏర్పాటు- చేసిన ధరలస్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారు. దీనికింద రూ.7,802 కోట్లు- ఖర్చుచేసి మేం రైతులకు తోడుగా నిలబడితే మీరు ఆ విధానానికి మంగళం పాడారు. మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ- అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు- రైతులకు ఎరువుల కష్టాలే. ఏ సీజన్‌లో పంట నష్టం వస్తే, అదే సీజన్ ముగిసేలోపు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ, మరుసటి సీజన్‌లోగా ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్(పంట నష్టపరిహారం)ను అందించే పద్ధతినీ ధ్వంసంచేశారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్నీ ఎత్తివేశారు. మేం క్రమం తప్పకుండా ఇస్తున్న రైతు భరోసాను ఎత్తివేసి, పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా, రైతులకు పెట్టు-బడి సహాయం కింద ఏడాదికి రూ.20వేలు, అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చి, వెన్నుపోటు- పొడిచారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు. రెండేళ్లకు కలిపి రూ.40వేలు ఇవ్వాల్సి ఉంటే ఇచ్చింది రూ.5వేలు మాత్రమే. అదికూడా సుమారు 7 లక్షల మంది రైతు కుటు-ంబాలకు ఎగ్గొట్టారు. అందుకే బాబు ష్యూరిటీ-, మోసం గ్యారంటీ-' అంటూ వైఎస్ జగన్ ఎండగట్టారు.




## చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం

అమరావతి,సెప్టెంబర్3(సాక్ష్యం): సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైంది. నేతన్నల అభివృద్ధికి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ ప్రభుత్వం సదుపాయం కల్పిస్తోంది. రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు- చేయిస్తోంది. అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టింది. వినియోగదారులకు చేనేత దుస్తులను మరింత చేరువ చేయడానికి ఆప్కో ద్వారా డోర్ డెలివరీ సదుపాయం కల్పించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించింది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 40 ఆప్కో షోరూమ్ లను సిద్ధం చేసింది. నేటితరం అభిరుచులకు అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతగాంచిన పోచంపల్లి, ధర్మవరం, మంగళగిరి పట్టు-చీరలతో పాటు- రెడీమేడ్ దుస్తులను కూడా ఆప్కో షో రూమ్ లతో పాటు- ఆన్ లైన్ లోనూ ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. యువత, మహిళ, చిన్న పిల్లలు... ఇలా వర్గాల వారిని ఆకట్టు-కునేలా చేనేత రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో అందుబాటులో ఉంచింది. ప్రస్తుత పోటీ-ప్రపంచంలో ఈ కామర్స్ దే హవా. ఇంటి దగ్గర నుంచే ఇంటికి, తమకు అసవరమైన వస్తువులు, సరకులను ఈ కామర్స్ ద్వారా వినియోగదారులు కొనుగోలు చేసుకుంటు-న్నారు. మారుతున్న అభిరుచులకు అనుగుణంగా, నేతన్నలు నిలదొక్కుకోడానికి ఈ కామర్స్ లోకి రాష్ట్ర ప్రభుత్వం అడుగుపెట్టింది. చీరలు, దోతీలతో పాటు- రెడీమేడ్ చేనేత వస్త్రాలను ఈ కామర్స్ లో లభించేలా విక్రయాలు ప్రారంభించింది. నేరుగా ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ చేసేలా వ్యవస్థను రూపొందించింది. చాలా తక్కువ కాలంలోనే ఆన్ లైన్ ద్వారా రూ.45 లక్షల విలువైన చేనేత వస్త్రాలు అమ్మకాలు జరిగాయి. ఈ అమ్మకాలను మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ కామర్స్ లో చేనేత వస్త్రాల లభ్యతపై విశేష ప్రచారం ప్రారంభించింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆప్కో ద్వారా చేనేత అమ్మకాలు జరుగుతున్నాయి. రాష్టంతో పాటు- దేశ వ్యాప్తంగా 92 ఆప్కో షో రూమ్ లున్నాయి. గతేడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత పుట్టపర్తి, ప్రొద్దుటూరు, -టె-క్కలి, ఎమ్మిగనూరు, అనకాపల్లిలో అయిదు షో రూమ్ లను ప్రారంభించింది. చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి అనుగుణంగా 40 ఆప్కో షో రూమ్ ల ద్వారా ఆన్ లైన్ లో చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రారంభించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జియో మార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థలకు ఈ 40 ఆప్కో షో రూమ్ లను అనుసంధానం చేసింది. చేనేత అనగానే అందరికీ గుర్తుకొచ్చేది చీరలు, తువాళ్లు, లుంగీలు, దుప్పట్లు-, షర్ట్ బిట్లు-. ప్రస్తుత తరం అభిరుచులకు అనుగుణంగా, అన్ని వర్గాల వారికి నచ్చేలా నూతన డిజైన్లతో రెడీమేడ్ చేనేత వస్త్రాలను తయారు చేసి, అమ్మకానికి పెట్టింది. ఇందుకోసం పలువురు డిజైనర్లను సైతం ప్రభుత్వం నియమించింది. వధూ వరులకు అవసరమైన దోతీలు, మోడి జాకట్లు-, చీరలు, షర్టులు, లెనిన్ షర్ట్ లతో పాటు- నేటి యువతను ఆకట్టు-కునేలా కుర్తాలు, షార్ట్ కుర్తాలను సైతం అమ్మకాలు చేస్తున్నారు. చిన్న పిల్లలకు కూడా సరిపడేలా గౌన్లు, ఇతర దుస్తులను కూడా కొత్త కొత్త డిజైన్లతో సిద్ధం చేసి విక్రయాలు చేస్తోంది. కలంకారీ చీరలు, పెన్ కలంకారీ చీరలు, డిజిటల్ ప్రిం-టె-డ్ చీరలు, ఎంబ్రాయిడింగ్ చీరలను కూడా ఆప్కో షో రూమ్ లతో పాటు- ఆన్ లైన్ లోనూ విక్రయిస్తున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటు-న్న చర్యలతో ఈ కామర్స్ లో చేనేత వస్త్రాల లభిస్తుండడంతో, విక్రయాలు ఘణనీయంగా పెరిగాయి. దీంతో చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ పెరిగి, నేతన్నలకు ఆర్థిక భరోసా లభిస్తోంది. నేతన్నలు గౌరవప్రదమైన జీవనం సాగించడంతో 365 రోజులూ వారికి ఉపాధి కల్పించాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం. నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే...మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పనతో చేనేత రంగంలో ఉత్సాహం నెలకొంది. చేనేత ఉత్పత్తుల విక్రయాల పెంపుదలకు కో ఆప్టెక్స్, టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్ తో ఒప్పందాలు చేసుకున్నాం. ముఖ్యంగా ఈ కామర్స్ లో దిగ్గజ సంస్థలైన ఫ్లిప్ కార్ట్, అమెజాన్, జియో మార్ట్, ఓఎన్డీసీ ద్వారా ఆన్ లైన్ లో చేనేత దుస్తుల అమ్మకాలను ప్రారంభించాం. నేటి తరం అభిరుచులకు అనుగుణంగా రెడీమేడ్ చేనేత వస్త్రాలను తయారు చేయించి, ఆప్కో షో రూమ్ లతో పాటు- ఆన్ లైన్ లోనూ అమ్మకాలు చేస్తున్నాం.

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పై సస్పెన్షన్ వేటు

పాఠశాలలో పిఎంశ్రీ నిధులు పక్క దారి


PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER:NALGONDA
Present: B.Bixapathi, M.A. B.Ed.

Rc. No.: Spl/B1/2025 Dt:03.09.2025.

Sub: PUBLIC SERVICES – Smt. G Madhavi, S.A. (S.S.) (Ex-HM (FAC)), ZPHS Chityal, Chityal (M), Nalgonda District – Misuse of PM SHRI Funds – Behaved disgustingly and verbally abused the Inquiry Officers – Shown Negligence and derelictions towards duty which is against Conduct Rules, 1964 – Suspension from Service – Orders Issued.

Ref: 1. News Article published in Aadab Hyderabad News Paper on 01.08.2025.
2. Complaint of the Teachers of ZPHS Chityal, Dt: 23.07.2025.
3. Proc.Rc.No. Spl/B1/2025, Dt: 01.08.2025 of this Office
4. Proc.Rc.No. Spl/B1/2025, Dt: 18.08.2025 of this Office
5. Representation of the Inquiry Officers dated. 02.09.2025.

ORDER

Where as it has brought to notice of the under signed who is the competent authority (appointing authority) vide above reference cited that Smt. G Madhavi, S.A (S.S.) (Ex-HM (FAC)), ZPHS Chityal, Chityal (M), Nalgonda District has misused the PM SHRI funds sanctioned to ZPHS Chityal, Keeping transactions of PMSHRI funds Register at her home, snatched the bag containing the UCs, vouchers, cash books related to PM SHRI funds and School Teachers reports submitted to the Inquiry Officer from the Inquiry Officer and scattered them and threaten the Inquiry Officers as she would not let them to go out with the records and also verbally abused them, behaved disgustingly and Shown Negligence and derelictions towards duty which is against Conduct Rules, 1964 (reason for suspension)

And where as disciplinary proceedings against Smt. G Madhavi, S.A (S.S.) (Ex-HM (FAC)), ZPHS Chityal, Chityal (M), Nalgonda District are contemplated. And whereas the Government of Telangana undersigned (Appointing authority) after careful consideration of the available material and having due regard to the circumstances of the case are satisfied that it is necessary to place Smt. G Madhavi, S.A. (S.S.) (Ex-HM (FAC)), ZPHS Chityal, Chityal (M), Nalgonda District under suspension.

Now, therefore in exercise of the powers conferred by sub-rules (1) of rule 8 of Telangana Civil Services (CCA) Rules, 1991 the undersigned (Appointing authority ) here by place Smt. G Madhavi, S.A. (S.S.) (Ex-HM (FAC)), ZPHS Chityal, Chityal (M), Nalgonda District under suspension in public interest from the date of communication of this orders and shall continue to be under suspension until the conclusion of the disciplinary proceedings.

It is further ordered that during the period of this order remaining in force, the headquarters of Smt. G Madhavi, S.A. (S.S.) (Ex-HM (FAC)), ZPHS Chityal, Chityal (M), Nalgonda District shall be at Chityal village of Chityal Mandal and the said Smt. G Madhavi, S.A. (S.S.) (Ex-HM (FAC)), ZPHS Chityal, Chityal (M), Nalgonda District shall not leave the Head Quarters without obtaining the Prior permission of the undersigned.

The individual is eligible to get the subsistence allowance as per rules.

District Educational Officer,
Nalgonda

To
Smt. G Madhavi, S.A. (S.S.) (Ex-HM (FAC)), ZPHS Chityal, Chityal (M), Nalgonda District (Through H.M. Concerned)
Copy to the Head Master, ZPHS Chityal for taking necessary action.
Copy to Sri. P Saida Naik, M.E.O. (FAC), Chityal for information.
Copy to Sri. Ch Yogendranath, F.A.O., O/o. the D.E.O. & E.O. D.P.O., S.S., Nalgonda for information.
Copy submitted to the Director, School Education, Telangana, Hyderabad for favour of kind information.

**చిట్యాల సెప్టెంబర్ 3బీ(సాక్ష్యం)** చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి గతంలో పనిచేసి ప్రస్తుతం అదే పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తుంది ఆమె ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలుగా ఉన్న సమయంలో పాఠశాలకు పీఎం శ్రీ పథకం ద్వారా మంజూరైన నిధులు దుర్వినియోగం చేసినట్లు ఆమె మీద తల పత్రికలలో అభియోగాలు,సహ ఉద్యోగులు కంప్లైంట్ ఇవ్వగా వెంటనే జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి విచారణకు ఆదేశించడం జరిగింది ఇటీవల కాలంలో ఆమెను విచారించడానికి జిల్లా అకౌంట్స్ అండ్ ఫైనాన్స్ ఆఫీసర్ సిహెచ్ యోగేంద్రనాథ్ చిట్యాల ఎంఈఓ పి సైదా నాయక్ విచారణ జరిపి జిల్లా విద్యాధికారికి మంగళవారం నాడు వివరాలు అందజేయడం జరిగింది. విచారణలో పీఎంశ్రీ నిధులు దుర్వినియోగం విధుల పట్ల నిర్లక్ష్యం సహ ఉద్యోగుల పట్ల దురుసు ప్రవర్తన వంటి విషయాలు విచారణలో తేలడంతో బుధవారం నాడు జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆమెపై రూల్ 1964 ప్రకారం సస్పెన్షన్ వేటు వేయడం జరిగింది..

## ఐఐటి బోధించడానికి ట్యూటర్స్ కావలెను

**చిట్యాల సెప్టెంబర్ 3(సాక్ష్యం)** చిట్యాల,నార్కట్ పల్లి,కట్టంగూర్ నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6,7,8,9 ఇంగ్లీష్ మీడియం తరగతులకు విద్యార్థులకు ఐఐటి ఫౌండేషన్ విద్యను బోధించుటకు ట్యూటర్లు కావాలేను బోధన వేళలు ఉదయం 7:30 నుండి 8 వరకు సాయంత్రం 4:30 నుండి 5:30 వరకు సబ్జెక్టు గణితము,రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం ఆసక్తి ఉన్నవారు నార్కట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 7న ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది అని ఎంఈఓ పి సైదా నాయక్ ప్రకటనలో తెలిపారు.సంప్రదించవలసిన నెంబర్లు 9493484768,9441331489,9494352164

### వరుసగా ఐదోసారి వేలం పాటలో

## లడ్డూ దక్కించుకున్న వోరుగంటి నిఖిల్

**కోదాడ సెప్టెంబర్ 3 (సాక్ష్యం)** పట్టణంలో విజయగణపతి దేవాలయం వద్ద గణేషుడి నవరాత్రి ఉత్సవాల్లో బుధవారం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో ప్రముఖ పారిశ్రామికవేత్త వోరుగంటి వెంకట బ్రహ్మం కుమారుడు వోరుగంటి నిఖిల్ రూ.38,116లకు పాట పాడి వరుసగా ఐదోసారి లడ్డూ దక్కించుకున్నాడు. వోరుగంటి నారాయణ, ధనలక్ష్మి జ్యుయలర్స్, డైమండ్స్ నిర్వాహకులు వోరుగంటి వెంకట బ్రహ్మం, రాము, నవీన్ బ్రదర్స్ అన్నదానం నిర్వహించారు. బొలిశెట్టి కృష్ణయ్య, చలపాటి శివ, గోపవరపు ఉపేందర్, అర్చకుడు హనుమాన్ శాస్త్రి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### గణనాథుడికి ప్రత్యేక పూజలు

## నిర్వహించిన చిరుమర్తి లింగయ్య



**చిట్యాల సెప్టెంబర్ 3 (సాక్ష్యం)** చిట్యాల మున్సిపాలిటీలోని 10వ వార్డ్ నందు యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ లింగస్వామి,పొన్నం లక్ష్మయ్య, బొబ్బిలి శివశంకర్ రెడ్డి,మెండే సైదులు,ఆరూరి సత్తయ్య,సిలివేరు శేఖర్,సిలివేరు పరమేష్, గుండ్లపల్లి వెంకన్న, ఐల నరేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు డీజేలు సీజ్

**రెంజల్, సెప్టెంబర్ 03 (సాక్ష్యం)** రెంజల్ మండల కేంద్రంలోని కళ్యాపూర్ గ్రామంలో వినాయక నిమజ్జనంలో భాగంగా నిబంధనలు ఉల్లంఘించి డీజే లు పెట్టారని అట్టి మూడు డీజే లను సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. నేడు జరగబోయే వినాయక నిమజ్జనంలో నిబంధనలు ఉల్లంఘించి డిజే లు పెట్టినట్లయితే అట్టి డీజేలను సీజ్ చేయడం జరుగుతుందని అలాగే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.



## వినాయక మండపం వద్ద మహాగణపతి హోమం





**చిట్యాల సెప్టెంబర్ 3(సాక్ష్యం)** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శ్రీ రామ లింగేశ్వర స్వామి గుడిలో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ శ్రీ మహా గణపతి వద్ద ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ మోహనచార్యులు అర్చకతత్వంలో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ టీచర్ పల్లపు బుద్ధుడు భార్గవి ఆధ్వర్యంలో మహాగణపతి హోమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాగణపతి హోమం రైతులకు పంటలు పండాలని ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని మహాగణపతి హోమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు రామకృష్ణ,బోయ సైదులు,మహేష్, అనంతుల మల్లేష్,అవిశెట్టి మల్లేష్, మట్టిపల్లి పురుషోత్తం,వినోద్, ఉడుగు శంకర్,జన్నపల రాము, అనంతల శంకరయ్య,జనగాం స్వామి, పల్లపు శివ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు ఒకరు మృతి..మరొకరికి గాయాలు..



**చిట్యాల సెప్టెంబర్ 3బీ(సాక్ష్యం)బీ** జాతీయ రహదారిపై చిన్నకాపర్తి గ్రామం వద్ద ద్విచక్ర వాహనం కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన దేశపాక శ్రీశాంత్ చిట్యాల పట్టణానికి చెందిన శివ కార్తీక్ ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారిపై పెద్ద కాపర్తి గ్రామ శివారు చెరువు వద్ద యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ వైపు నుండి చిట్యాలకు వెళ్తున్న మహేంద్ర కంపెనీకి చెందిన నెంబరు గల టీజీ 24 5888 కారును చంద్రశేఖర్ అనే వ్యక్తి అజాగ్రత్తతో నిర్లక్ష్యంతో అతివేగంగా నడిపి ద్విచక్ర వాహనం ఢీకొట్టగా ద్విచక్ర వాహనం పైన శ్రీశాంత్,శివ కార్తీక్ తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కొరకు ఆసుపత్రికి తరలించగా బుధవారం తెల్లవారుజామున శ్రీశాంత్(20) హైదరాబాదులోని నీలాద్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. శివ కార్తీక్ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. మృతుని తల్లి దేశపాక ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు.

## శ్రీ సాయి నగర్‌లో కుంకుమ పూజలు





**కోదాడ సెప్టెంబర్ 3(సాక్ష్యం )** కోదాడ పట్టణంలోని 22వ వార్డు శ్రీ సాయి నగర్లో గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద బుధవారం కుంకుమ పూజ, అష్టలక్ష్మి హారతీలు, నిర్వహించారు. ఏడవ రోజు పూజలో భాగంగా ఎస్.కె అలీ బాయ్, సైదాబీ లడ్డు ధాతగా ఉన్నారు. లడ్డు పాట 10,016 రూపాయలకు పెద్దోజు వీరాచారి శైలజ అందుకున్నారు. అనంతరం అమ్మవారి చీర వేలంపాటలో జుట్టుకొండ శార్య తల్లిదండ్రులు లక్ష్మయ్య, సత్యవతి అందుకున్నారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నవరాత్రుల సందర్భంగా అన్నదానం పుణ్యకార్యం

మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్ రావు బొల్లం మల్లయ్య యాదవ్







**కోదాడ సెప్టెంబర్ (సాక్ష్యం )** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్ లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని కాన్వాసింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని వేరువేరుగా తమ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ప్రారంభించారు. లడ్డూ వేలం పాటను లక్ష్మీ సాయి లారీ ఆఫీస్ చింతల వీరయ్య దక్కించుకున్నారు. పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ, మధుసూదన్, మాజీ ఎంపీపీ చింతా కవితా రెడ్డి, గట్ల కోటేశ్వరరావు, అసోసియేషన్ అధ్యక్షులు అర్వపల్లి హనుమంతరావు, ఉపాధ్యక్షులు చాప గోవిందరావు, ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు, సహాయ కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాసరావు, కోశాధికారి సముద్రాల బద్రిష్, బొడ్ల నాగేశ్వరరావు, ఆగిర్ పర్వతాలు పాల్గొన్నారు

## డిప్యూటీ చీఫ్ ఇంజనీర్‌గా నాగేశ్వర్ రావ్



**మిర్యాలగూడ డివిజన్ సెప్టెంబర్ 03 (సాక్ష్యం న్యూస్)** మిర్యాలగూడ నియోజవర్గం దామరచర్ల మండలం కేతావత్ తండాకు చెందిన కేతావత్ నాగేశ్వర్ రావ్ కరీంనగర్ జిల్లా రామగుండం కాళేశ్వరం నీటిపారుదల శాఖ కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ గా పదోన్నతిపై వచ్చారు. ఈ మేరకు బుధవారం డిప్యూటీ సీఈ గా భాధ్యతలు స్వీకరించారు. అనంతరం పలువురు డిఈ,ఏఈలు శాలువా, బొకేలతో సన్మానించి స్వాగతం పలికారు.

## ఆర్థిక భరోసా అందించిన సహ ఉద్యోగులు



**చిట్యాల సెప్టెంబర్ 3(సాక్ష్యం)** ట్యాల పట్టణంలో ప్రీమియం చిక్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మునుగోడు మండలం ఊకోండి గ్రామవాసి బింగి మత్స్యగిరి పని చేస్తు ఏప్రిల్ 24 న రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆయన కుటుంబానికి ఆసరాగా చిక్ ఫీడ్స్ కంపెనీలో తెలంగాణలో పని చేస్తున్న ఉద్యోగస్తులు అందరూ తమ ఒక్కరోజు వేతనాన్ని రు 1,57,167/- మొత్తాన్ని చెక్కు రూపంలో కంపెనీ రీజనల్ హెడ్ జ్ఞాన శేఖర్,డాక్టర్ అజయ్,సామ్రాట్ లు మృతుని తల్లిదండ్రులకు చెక్కు ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల బ్రాంచ్ మేనేజర్ శ్రీశైలం, అకౌంటెంట్ అశోక్,డిస్పాచ్ సూపర్వైజర్ శ్రీశైలం తదితరులు పాల్గొనడం జరిగింది.

### విద్యావాలంటరీ ఏర్పాటుకు

## సహకరించిన ఎంపిఎల్ యాజమాన్యం కృతజ్ఞతలు



**చిట్యాల సెప్టెంబర్ 3(సాక్ష్యం)** చిట్యాల మండలము నేరడ గ్రామం ఎంపీపీఎస్ పాఠశాలకు ఎంపిఎల్ కంపెనీ సహకారంతో విద్యా వాలంటీర్ ఏర్పాటు చేసినందుకు బుధవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఎంపిఎల్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ అజయ్ కుమార్,జీఎం సదన్ బాబు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ భవిష్యత్తులో పాఠశాలకు అవసరమైన సందర్భంలో సహాయ సహకారాలు అందిస్తామని కంపెనీ తరఫున హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు జోగారావు,కరుణాకర్,సాగర్ల నరేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ముక్తేశ్వరం మేజర్ మైనర్ కాలువ

## కూలిన పిల్లర్‌ను పరిశీలించిన అధికారులు



**కోదాడ : సెప్టెంబర్ 03 (సాక్ష్యం)** ముక్తేశ్వరం మేజర్ సిక్స్ ఎల్ మైనర్ కాలువ పిల్లర్ కూలడం మూలాన నీళ్లు స్టోరేజ్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల ఆదేశానుసారం బుధవారం డివిజనల్ ఇంజనీర్ సురేఖ, మరియు సూపర్వైజర్ వర్క్ ఇన్స్పెక్టర్ అధికారులు కాలువలో పగిలిన సిక్స్ సెల్ పిల్లర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ. కాలువ పై రైతులు పంట పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందని కాలువపై రెండు కిలోమీటర్ల మేర బిటి రోడ్డు నిర్మాణం, 6,వ కాలువ పూడిక పనులు చేయాలని రైతుల పక్షాన కోరారు. రైతులు నలజాల రామారావు, మండాది శీను వీరేపల్లి నాగమోహన్రావు శ్రీను ఉన్నారు.

### "జనహిత మార్నింగ్ వాక్"తో

## మార్చుదాం దేవరకొండ ముఖచిత్రం

– ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ: నేరడుగొమ్ము,: సెప్టెంబర్ 3 (సాక్ష్యం)** నేరేడుగొమ్ము మండల కేంద్రంలో లి"జనహిత మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులతో కలసి పర్యటించి,గ్రామ ప్రజలకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడిక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ప్రజా సమస్యలు తెలుసుకోవడం, తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

◆ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించడం, ప్రజాక్షేత్రంలోకి అధికారులు తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,మండల ముఖ్య నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు,అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వేరో కోర్‌ను బలోపేతం చేయడమే లక్ష్యం

– బాబు నాయక్ స్వేరో



**కోదాడ, సెప్టెంబర్ 03: (సాక్ష్యం)** స్వేరో కోర్ ను బలోపేతం చేయడమే లక్ష్యం అని బాబు నాయక్ స్వేరో అన్నారు. స్వేరోస్ నెట్వర్క్ లో భాగమైన స్వేరో కోర్ ను బలోపేతం చేయడంలో భాగంగా రాష్ట్రవ్యాప్త పర్యటన నిర్వహిస్తున్న బాబు నాయక్ స్వేరో తన పర్యటనలో భాగంగా బుధవారం సూర్యాపేట జిల్లాకు రావడంతో స్వేరోస్ ఆయనను ఘనంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా కోదాడలో ఏర్పాటుచేసిన సమావేశంలో స్వేరోకోర్ ఫౌండర్ బాబు నాయక్ స్వేరో పాల్గొని స్వేరోకోర్ అనేది స్వేరో కార్ప్స్ ఏర్పాటు చేయడంలో భాగంగా ఏర్పాటుచేసిన విభాగం అని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువతి యువకులను స్వేరో కార్ప్స్ లో చేర్చి వారిని మంచి ఫిజికల్ ఫిట్నెస్ ఉన్నవారిగా ఆరోగ్యం పై అవగాహన కల్పించే కమాండర్లుగా మలచడమే లక్ష్యమని స్వేరోస్ సిద్ధాంతమైన అక్షరం, ఆరోగ్యం, ఆర్థికంలో ఒక భాగమైన ఆరోగ్యం అనేదాన్ని సమాజంలో ఒక ముఖ్యమైన అవసరంగా ప్రచారం చేయడంలో ఇది పనిచేస్తుందని అలాగే బలహీన వర్గాలను బలమైన వర్గాలుగా మలచడంలో దీని పాత్ర ముఖ్యమని వివరించారు. ఈ సందర్భంగా సూర్యాపేట స్వేరోస్ బాబు నాయక్ స్వేరో ను ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా కొండపల్లి మనీ ని స్వేరోకోర్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యపేట జిల్లా కన్వీనర్ చెరుకుపల్లి కిరణ్, సీనియర్ స్వేరో చడపకు రవికుమార్, బొల్లికొండ వీరస్వామి, చడపంగు నాగార్జున, విజయనిర్మల, జ్యోతి రాణి, వీరస్వామి,మందా వెంకటేశ్వరులు తదితరులు పాల్గొన్నారు.

# అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఎమ్మెల్యే కడియం

## – గండి రామారం కుడి కాలువ ద్వార సాగు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య







**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** ఒకప్పుడు రాష్ట్రంలోనే అత్యంత కరువు ప్రాంతం అయిన జనగామ నేడు రాష్ట్రంలోనే ఎక్కువ వరి ధాన్యం ఉత్పత్తి చేసున్న జిల్లాగా మారిందని దానికి కారణం దేవాదుల ఎత్తిపోతల పథకమే అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. గండి రామారం (మల్లన్న గండి) రిజర్వాయర్ నుండి 29కోట్లతో నిర్మించిన కుడి కాలువ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలువను ప్రారంభించి కాలువ ద్వారా సాగు నీటిని విడుదల చేశారు.అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఎడారి వంటి పరిస్థితుల్లో జీవిస్తున్న రైతుల సంక్షేమం కోసం ఇంత భారీ ఎత్తున నీటిని విడుదల చేయడం నిజంగా ఒక చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. ఇది కేవలం ప్రాజెక్ట్ నుండి నీటి విడుదల కాదు%ా% వందలాది కుటుంబాలకు కొత్త జీవం పోసే అభివృద్ధి అని అన్నారు. రైతు క్షేత్రంలో పచ్చదనం కాసేలా చేసిన ఈ సాహసం అనుభవజ్ఞుడైన నాయకుడు కడియం శ్రీహరి సాధ్యం అని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కడియం శ్రీహరి ఎప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అంతే అభిమానంతో నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు 800 కోట్ల రూపాయలతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి జరగడం ఆయన కడియం శ్రీహరి దూరదృష్టికి నిదర్శనం అని అన్నారు. నియోజకవర్గానికి ప్రధానంగా 100 పడకల ఆసుపత్రి, డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, డిగ్రీ కాలేజ్, రహదారుల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని వెల్లడించారు. గత 20 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గాన్నిల్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తనదైన శైలిలో అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చారని స్పష్టం చేసారు. స్టేషన్ ఘనపూర్‌కు తండ్రిగా, ప్రజలకు అండగా, తన ఆరోగ్యం గురించి కూడా ఆలోచించకుండా రోజూ నియోజకవర్గం కోసం పాటుపడుతున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఇప్పుడు ఏ సమస్య వచ్చినా నేరుగా రావచ్చు అన్నారు. ప్రజల కోసం అందుబాటులో ఉండటం మా కుటుంబానికి ఆనవాయితీ అని ఎంపీ వివరించారు. రాబోయే రోజుల్లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మరింత నిధులు తెచ్చి అభివృద్ధి చేసి చూపిస్తాం అని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని ఎంపీ పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గుట్టలనుండి కూడా కాలువ తీయవచ్చు ,గోదావరి జలాలు పారించవచ్చు ,పంట పొలాలు పండించవచ్చు అని ఈ కాలువ నిరూపించిందని అన్నారు. 29కోట్లతో నిర్మించిన మల్లన్న గండి రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా 5వేల 600ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందనుందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏతైనా ప్రాంతాలకు సాగు నీరు అందించాలని ప్రారంభించిన ప్రాజెక్టు దేవాదుల ఎత్తుపోతల ప్రాజెక్టు అని అన్నారు. 2003 లో దేవాదుల మొదటి దశ , ఆనాడు దేవాదుల పేరుతో కడియం శ్రీహరి కొత్త డ్రామా ఆడుతున్నాడని కొంత మంది విమర్శలు చేశారని, కానీ ఆనాడు విమర్శలు చేసిన వారికీ నేడు కాలువల ద్వారా పారుతున్న గోదావరి జలాలు చూసి జ్ఞానోదయం అయిందని అన్నారు. ఒకప్పుడు తొండలు గుడ్లు పెట్టని భూమిలో నేడు బంగారం పండుతుందని దానికి కారణం దేవాదుల ఎత్తిపోతల పథకమేనని పేర్కొన్నారు. రాష్ట్రం లోనే అత్యంత కరువు ప్రాంతం అయిన జనగామ నేడు పంట పొలాలతో సస్యశ్యామలం అయింది అంటే దానికి కారణం దేవాదుల ప్రాజెక్టేనని వెల్లడించారు.

**1015కోట్లతో ప్యాకేజీ 6పనులకు ఆమోదం :**
గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్ట్ ను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. దేవాదుల ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించే అవకాశం ఉందని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి కాలువల వెంట తిరుగుతూ వెంటపడి పనులు చేస్తున్నానని తెలిపారు. దేవాదుల 3దశ 6ప్యాకేజీ ద్వారా 4నియోజకవర్గాలలో 78వేల ఎకరాలకు సాగు నిరందించే అవకాశం ఉందని ఈ విషయాన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగానే సవరించిన అంచనాలతో 1015కోట్ల నిధుల మంజూరుకు ఆమోదం తెలిపారని తెలిపారు. ఏడాది లోపు ప్యాకేజీ 6పనులు పూర్తి చేసి చేస్తానని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మాత్రమే కాదు ఉమ్మడి జిల్లా అభివృద్ధి చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాని వెల్లడించారు.

**నియోజకవర్గ అభివృద్ధికి 1000 కోట్లు :**
ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి 1000 కోట్ల నిధులు తీసుకువచ్చానని, ఉమ్మడి జిల్లాలోనే ఏ నియోజకవర్గానికి ఇన్ని నిధులు రాలేదని తెలిపారు. 1000 ఎక్కడ వచ్చాయి అని అడిగే వారికీ ప్రతీ పని వివరాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఘనపూర్ నుండి నవాబ్ పేట వరకు ప్రధాన కాలువతో పాటు ఉప కాలువలకు సిసి లైనింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అశ్వారావుపల్లి కుడి కాలువ పనులు అసంపూర్తిగా ఉండడంతో కాలువ వెంట తిరిగి పనులు పూర్తి చేసి జీడికల్ వరకు నీళ్లు తీసుకువెళ్ళగలిగామని అన్నారు. గండి రామారం నుండి చిల్పూర్, వేలేరు మండలాలకు సాగు నీరు అందించేందుకు 104తో లిఫ్ట్ పనులు జరుగుతున్నాయని 3నెలలో ఆ పనులు పూర్తి అవుతాయాని తెలిపారు. గండి రామారం కుడి కాలువ ఉప కాలువల పనులు కూడా త్వరలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. గండి రామారం ఎడమ కాలువ పనులు కూడా త్వరలోనే చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి రెండు పంటలకు సాగు నీరు అందించి చూపిస్తానని స్పష్టం చేశారు.

**నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా :**
రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి, ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. తన చివరి శ్వాస వరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు. 15ఏళ్ళు అధికారంలో ఉండి ఎం చేశారని ఈ రోజు పాదయాత్ర చేస్తున్నారని విమర్శించారు. పాదయాత్ర రోడ్ల మీద కాదు కాలువల వెంట చేస్తే తెలుస్తుందని అన్నారు. చాలామందికి అవకాశాలు వస్తాయని అవకాశం వచ్చినపుడు ప్రజలకు మనం ఎం చేశామో గమనించాలని అన్నారు. ప్రజలకు మేలు చేసిన వల్లనే ప్రజలు గుర్తు పెట్టుకుంటారని అన్నారు. రాజకీయాలు సంపాదన కోసం కాదని సేవ చేయడానికి మాత్రమే చేయాలనీ సూచించారు. ప్రజలలో ఉంటు ప్రజల కష్ట సుఖలలో పాలుంచుకుంటే గుర్తింపు అదే వస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అవిధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలనీ అన్నారు. ముఖ్యమంత్రి మన నియోజకవర్గం పై చూపిస్తున్న ప్రేమకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణాలోనే రెండవ అతి పెద్ద నగరం అయిన వరంగల్ కు క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కావాలని అడిగిన వెంటనే మంజూరు ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి మనపై చూపిస్తున్న ప్రేమను కాపాడుకోవాలంటే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురావేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ టెంపుల్ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు కరుణాకర్ రావు, నరేందర్ రెడ్డి, నీటి పారుదల శాఖ ఎస్ఈ సుధీర్, ఈఈ వినయ్, డీఈ సంపత్, ఏఈలు ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

### గణేష్ ఉత్సవాల సందర్భంగా భవాని


## యూత్ బాలల వినాయకుడికి ఘనంగా పూజలు

– ఘనంగా నిమజ్జన కార్యక్రమం









**చౌటుప్పల్ సెప్టెంబర్ 03 (సాక్ష్యం)** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని భవాని నగర్‌లో గణేష్ ఉత్సవాల సందర్భంగా భవాని యూత్ బాలల వినాయకుడి కి నిర్వాహకులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం కోలాట ముత్యాలతో, డప్పుల వాయిద్యాలతో గణనాథుడి యొక్క శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడు రాత్రుల పూజలు అందుకున్న గణనాథుడు యొక్క పవిత్రమైన లడ్డును వేలంపాట వేశారు. అట్టి లడ్డును బొబ్బిళ్ళ జ్యోతి – కాళేశ్వర్ దంపతులు కైవసం చేసుకున్నారు. గణనాథుడి యొక్క పట్టు వస్త్రాలను నేపతి జయ – శ్రీనివాస్ దంపతులు, పూజలు అందుకున్న పవిత్రమైనటువంటి ఫలాలను త్రినాధరావు – వనిత దంపతులు వేలంపాటలో కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏడు రాత్రులు గణనాథుడు యొక్క పూజలో పాల్గొన్న ప్రతి భక్తుడికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా గణనాథుడి యొక్క మండపానికి మరియు అన్నదాన కార్యక్రమానికి దాతలుగా ఉన్న వారికి కూడా ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బొబ్బిళ్ళ ఉత్తేజ్, శంకర్, వరుణ్, ధనుష్, వినయ్, బొబ్బిళ్ళ సుభాష్, బొబ్బిళ్ళ రాజేందర్,శంకర్ అధిక సంఖ్యలో మహిళలు, పాల్గొన్నారు.

---

## ప్రభుత్వ సీలింగ్ భూమిని కాపడాలని గ్రీవెన్స్ డేలో వినతిపత్రం అందజేత

### – సామాజిక కార్యకర్త చిలుముల కొండలు



**మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 03 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ మూడో వార్డు లోని అన్యాక్రాంతమైన ప్రభుత్వ సీలింగ్ భూమిని (మల్లె తోట) ను ఇందిరమ్మ కాలనీకి ఆనుకొని ఉన్న చిన్న చెరువు స్థలాన్నిమరియు ఇందిరమ్మ కాలనీ కోసం కేటాయించిన వాటర్ ట్యాంక్ స్థలాన్ని తిరిగి స్వాధీన పరచుకోవాలని స్థానిక మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు సామాజిక కార్యకర్త చిలుముల కొండలు, మిర్యాలగూడ ఫిర్యాదు చేసినారు. ఇందిరమ్మ కాలనీ కోసం కేటాయించిన సర్వేనెంబర్ 60,61, ఎ. 03:04 గుంటల ప్రభుత్వ భూమిని (మల్లె తోట)ను అట్టి సర్వే నెంబర్ లలోని రైతుల దగ్గర నుండి డబ్బులు చెల్లించి అప్పటి ప్రభుత్వ అధికారులు 2009లో స్వాధీన పరచుకొని ఇందిరమ్మ కాలనీ కోసం కేటాయించడం జరిగింది. అలా మిగిలి ఉన్న కొంత భూమిని కొందరు కబ్జాదారులు అమాయక ప్రజలను నమ్మించి, మోసం చేసి ఒక గుంట స్థలానికి 6 నుండి 8 లక్షల వరకు అట్టి భూమిని అమ్మడం జరిగింది. ఈ విషయంపై గతంలో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఆర్డిఓ, తహసిల్దార్ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి వాటిలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించడం జరిగింది.అప్పటి నుండి తరచుగా ప్రభుత్వ అధికారుల స్థానచలనం జరుగుతుండడంతో ఇదే అదునుగా దాని మీద కన్నేసిన కబ్జాదారులు తిరిగి మళ్లీ యేదేచ్ఛగా అమ్మకాలు,అక్రమ నిర్మాణాలు చేబట్టి వాటికి మున్సిపల్ డోర్ నెంబర్లు తీసుకొని కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారు. మళ్లీ స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో సబ్ కలెక్టర్ తేదీ 13.09 2025 నాడు సంబంధిత అధికారులతో ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి, బోర్డులను పెట్టడం జరిగింది, అయినను అధికారులు పెట్టిన బోర్డులను సైతం దౌర్జన్యంగా తొలగించి అధికారులను బేఖాతరు చేస్తూ మళ్ళీ తిరిగి అక్రమ కట్టడాలను చేపట్టడం జరుగుతుంది. కానీ ఇప్పటివరకు ఎటువంటి కబ్జాదారులపైన చర్యలు తీసుకోలేదని సంబంధిత అధికారులకు తెలియజేసినారు, ఇకపై అక్రమితకు గురైన ప్రభుత్వ భూమిని తిరిగి ప్రభుత్వ అధీనంలో ఉంచుకొని ప్రభుత్వ కార్యాలయాలకు అలాగే మరే ఇతర ప్రజాప్రయోజనం కోసం ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది.

---

## మున్సిపల్ డ్రైనేజీ కాలువలా...? అక్రమార్కుల అడ్డాలా...?





**మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 03(సాక్ష్యం న్యూస్ )** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్డు, హౌసింగ్ బోర్డ్ కోదాడ రోడ్ ల లో డ్రైనేజీ కాలువలపై ఏర్పాటు చేసిన కల్వర్టులపై, శాశ్వత నిర్మాణాలను ఏర్పాటు చేసుకుని, రక రకాల వ్యాపారులు, వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. మున్సిపల్ రోడ్లను, డ్రైనేజీ కాల్వలపై నిర్మించిన స్లాబ్ లనే అడ్డలుగా మార్చుకుని, హోటల్లు, షోరూములు, హార్డ్వేర్ షాపులు, ట్రాక్టర్,ఆటో రిపేర్ షాప్ లు, బేకరీలు, లాంటి రకరకాల వ్యాపారాలను పాదాచారుల బాట మీదనే నడిపిస్తున్నారు. దీనివలన పట్టణంలో ట్రాఫిక్ వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హొటళ్లలో వాణిజ్య గ్యాస్ సిలిండర్లకు బదులు, గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ను వాడుతుండడం వలన గ్యాస్ సిలిండర్ల కోసం కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నల్గొండలో మున్సిపాలిటీ వారే, ఫుడ్ పాత్ పక్కన, షాపులు కట్టించి కిరాయిలకు ఇచ్చి మున్సిపాలిటీ రెవెన్యూ పెంచుకున్న విధంగా, మన మిర్యాలగూడలో కూడా, అదేవిధంగా మునిసిపాలిటీ వారు, ఇప్పుడు అక్రమంగా మున్సిపాలిటీ రోడ్ల పక్కన శాశ్వత నిర్మాణాలను చేపట్టిన వారిని తొలగించి మున్సిపాలిటీ వారి నిర్మాణాలను చేపట్టి కిరాయిలకు ఇచ్చి మన మిర్యాలగూడ మున్సిపాలిటీకి, రెవిన్యూ పెంచుకునే అవకాశం కలదు. దీనివలన అక్రమార్కులు ఇష్టానుసారంగా కట్టినట్లు కాకుండా, నిబంధనలకు అనుగుణంగా కడుతున్నారు కావు కావున, ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడవు అని ప్రజల అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ కమిషనర్ గాని ట్రాఫిక్ నియంత్రణ ట్రాఫిక్ పోలీస్ వారు గాని తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

---

## ఇంతటి ధవుర్భాగ్య పరిస్థితి ఇంకెన్నాళ్లు..?

– రైతు రాష్ట్ర నాయకులు"వేముల





**ధర్మపురి.సెప్టెంబర్ 03 (సాక్ష్యం)** ఈనాటి రోజులలో ఇంతటి ధవుర్భాగ్య పరిస్థితి ఇంకా ఎన్నాళ్ళు చూడడటం జరుగుతుందో మరీ అని రైతు రాష్ట్ర నాయకులు'వేముల విక్రమ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు."బుధవారం రోజున జగిత్యాల జిల్లా లోని ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న వ్యవసాయ మండల అధికారి కార్యలయం మరియు డివిజన్ అధికారి కార్యాలయం కు వెళ్లే సందర్భంలో కలుగుతున్న మురుగునీటి మడుగు వలన కలుగుతున్న ఇక్కట్లను పరిశీలించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు అటూ అధికారులు సిబ్బంది రైతులు ఎన్నో ఏళ్లుగా తీవ్రాతి తీవ్ర ఇక్కట్లు పడుతున్న సమస్య పరిష్కరించే నాధుడే కారువయ్యాడు అని ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికయినా ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రతిపాదికన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు లేని పక్షంలో తగిన కార్యాచరణ చేపడుతామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో శ్రీవినాయక రైతు మిత్ర సంఘము, కోసునూర్ పల్లె కార్యదర్శి బుక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## కాలుష్య రహిత విద్యుత్ ప్రోత్సహించడమే "సూర్యఘర్ " లక్ష్యం

### – టీజీఆర్ ఈడీసీఓ జిల్లా మేనేజర్ రాజేందర్






**ఖానాపురం సెప్టెంబర్ 3( సాక్ష్యం న్యూస్ ) :** గ్రామాలలో కాలుష్య రహిత విద్యుత్తును ప్రోత్సహించి స్థిరమైన భవిష్యత్ కోసం సౌర గ్రామాలను నిర్మిద్దామనితెలంగాణ పునరుద్ధరణీయ ఇందన వనరుల అభివృద్ధి సంస్థ( టీజీఆర్ ఈడీసీఓ ) జిల్లా మేనేజర్ రాజేందర్ అన్నారు. ఖానాపురం మండలంలోని ఖానాపురం , బుధరావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో మోడల్ సోలార్ విలేజ్ స్కీం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా టీజీఆర్ ఈడీసీఓ జిల్లా మేనేజర్ రాజేందర్ , ఎన్ పీడీసీఎల్ ఖానాపురం ఏఈ మంగమ్మ లు మాట్లాడుతూ సౌరశక్తి వినియోగంపై ప్రజలలో అవగాహన పెంపొందించడమే సదస్సు ముఖ్యోద్దేశమన్నారు. సౌరశక్తిని ఉపయోగించుకోవడం వల్ల విద్యుత్ బిల్లు ఆదా అవుతుందని, పచ్చదనం ,పరిశుభ్రమైన వాతావరణానికి దోహదపడుతుందన్నారు. గ్రామాల్లో ప్రధానమంత్రి సూర్యఘర్ : ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని వినియోగించుకుని అందరూ సౌరశక్తి కోసం సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల సంస్థాపన కోసం బ్యాంకు రుణాలను పొందవచ్చునని వివరించారు. వరంగల్ జిల్లాలోని ఖానాపురం మండలంలోని ఖానాపురం , బుధరావుపేట, పర్వతగిరి (మం) గ్రామం :పర్వతగిరి ,మం.గ్రా :ఇల్లందు, మం.గ్రా:రాయపర్తిమం.గ్రా : నెక్కొండ మోడల్ సౌరశక్తి గ్రామాలుగా ఎంపికయ్యాయని తెలిపారు. ఈప్రాంత ప్రజలు సౌరశక్తి పథకంను సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఆసక్తి గలవారు ఆన్‌లైన్‌లో నేషనల్ పోర్టల్ " పీఎం సూర్యఘర్ " ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో టీజీఆర్ ఈడీసీఓ ఫీల్డ్ ఆఫిసర్ నవీన్ కుమార్ యాదవ్ , ఖానాపురం, బుధరావుపేట పంచాయతీ కార్యదర్శులు సుప్రజ,రజిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎస్‌కే చైర్మన్‌గా ఎన్ శ్రీనివాసన్

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు చెన్నై సూపర్ కింగ్స్‌కు గుడ్ న్యూస్. మాజీ బీసీసీఐ, ఐసీసీ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాసన్ తిరిగిన సీఎస్‌కే చైర్మన్‌గా నియమితులయ్యారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో పేలవ ప్రదర్శన కనబర్చిన సీఎస్‌కే.. శ్రీనివాసన్ నియామకం బూస్ట్ ఇవ్వనుంది. క్రికెట్ పరిపాలన అధ్యక్షుడిగా శ్రీనివాసన్‌కు అపారమైన అనుభవం ఉంది. అతని అనుభవం జట్టు తిరిగి పుంజుకునేలా చేయనుంది. గతేడాది డిసెంబర్‌లో సీఎస్‌కే వ్యవస్థాపక కంపెనీ అయిన ఇండియా సిమెంట్స్ తమ వ్యాపారాన్ని అల్ట్రాటెక్‌కు



విక్రయించింది. దాంతో శ్రీనివాసన్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు జట్టు డైరెక్టర్ల బోర్డు నుంచి తాత్కలికంగా వైదొలిగారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీనివాసన్‌తో పాటు ఆయన కుమార్తె రూపా గురునాథ్ తిరిగి డైరెక్టర్లుగా నియామకమయ్యారు. తాజాగా 80 ఏళ్ల శ్రీనివాసన్ తిరిగిన సీఎస్‌కే ఛైర్మన్‌గా నియమితుడయ్యాడని జట్టు వర్గాలు పేర్కొన్నాయి. సీఎస్‌కే జట్టు ఏర్పాటులో శ్రీనివాసన్ కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన జట్టుగా సీఎస్‌కే నిలవడం వెనుక శ్రీనివాసన్ ఉన్నారు. ఇండియా సిమెంట్స్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు.. జట్టును ప్రత్యక్షంగా నిర్వహించకపోయినా.. పరోక్షంగా మార్గనిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. 2011లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. ప్రపంచ క్రికెట్‌లోనే అత్యంత ప్రభావవంతమైన వ్యక్తుల్లో ఒకరిగా నిలిచాడు. కానీ 2013లో ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం కారణంగా ఆయన పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఫలితంగా సీఎస్‌కే రెండేళ్ల పాటు నిషేధం ఎదుర్కొంది. శ్రీనివాసన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారని సీఎస్‌కే విశ్వనాథన్ మీడియాకు తెలిపారు. 'శ్రీనివాసన్ తిరిగి జట్టులోకి రావడం సీఎస్‌కేకు గొప్ప వరం లాంటిది. ఆయన అత్యుత్తమమైన నిర్వాహకుడు. శ్రీనివాసన్ పునరాగమనం పట్ల చాలా సంతోషంగా ఉన్నాను. ఆయన జట్టుతో ప్రయాణించకున్నా.. సలహాదారు పాత్రలో సేవలు అందిస్తారు. మేము ఆయనతో నిరంతరం సంప్రదింపులు జరుపుతాం. ప్రస్తుతం మేం ఇద్దరం చెన్నైలోనే ఉన్నాం. కాబట్టి రోజువారి వ్యవహారాల్లో ఆయన మాతో సంప్రదింపులు జరుపుతూనే ఉ ంటారు.'అని విశ్వనాథన్ చెప్పుకొచ్చారు. సీఎస్‌కేసీఎల్ బోర్డు ఛైర్మన్‌గా ఐపీఎల్ 2026తో పాటు సౌతాఫ్రికా 20 లీగ్ వరకు ఫ్రాంచైజీకి చెందిన జట్లను పర్యవేక్షించనున్నారు.

## బిగ్‌బాష్ లీగ్‌లోకి అశ్విన్ ఎంట్రీ

భారత క్రికెట్‌లో ఇప్పటివరకు ఎంతోమంది లెజెండరీ ప్లేయర్స్ వేర్వేరు ఫార్మాట్లలో తమ ముద్ర వేశారు. కానీ ఐపీఎల్‌కి గుడ్‌బై చెప్పిన కొద్ది రోజుల్లోనే మరో అంతర్జాతీయ లీగ్‌లో అడుగుపెట్టే అవకాశాలు వస్తే ఎలా ఉంటుంది? ఇదే ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో హాట్ టాపిక్ అయింది. రవిచంద్రన్ అశ్విన్ లాంటి లెజెండరీ బౌలర్ ఐపీఎల్ తర్వాత, భారీ క్రేజ్‌తో కొనసాగుతున్న ఒక విదేశీ లీగ్‌లో ఆడవచ్చని సమాచారం బయటకు రావడంతో ఆసక్తి మరింత పెరిగింది. ఒకవేళ ఇది నిజమైతే ఇండియన్ క్రికెట్ చరిత్రలో కొత్త కొత్త ట్రెండ్ ప్రారంభం అయినట్లే! ఇది అభిమానుల్లో ఆసక్తి, ఆత్రుతను పెంచుతోంది. అశ్విన్ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది అతని మ్యాజికల్ ఆఫ్ స్పిన్. టెస్ట్ క్రికెట్‌తోపాటు, ఐపీఎల్ లోనూ తన ప్రతిభను నిరూపించుకున్న ఈ ఆటగాడు ఎప్పుడూ సరికొత్త ట్రిక్స్ తో ప్రత్యర్థులను కంగారు పెడతాడు. అశ్విన్ 2011 వరల్డ్ కప్ టీమ్‌లో కూడా ఉన్నాడు. తరువాతి దశల్లో భారత క్రికెట్‌లో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తరఫున తన ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో తన అద్భుత ప్రదర్శనతో ఆయా జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 38 ఏళ్ల వయసులో కూడా క్రికెట్ పట్ల చూపుతున్న ప్యాషన్ నిజంగా ప్రేరణాత్మకం. క్రికెట్ వరల్డ్‌లో ఐపీఎల్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న టోర్నీ 'బిగ్‌బాష్ లీగ్'. క్రికెట్ ఆస్ట్రేలియా ఈ లీగ్‌ను ప్రతీ ఏడాది డిసెంబర్–జనవరిలో నిర్వహిస్తుంది. సాధారణంగా భారత ఆటగాళ్లు విదేశీ లీగుల్లో ఆడటానికి అనుమతి లేదు. అలా ఆడాలి అనుకుంటే పూర్తిస్థాయిలో ఇండియన్ క్రికెట్‌కు దూరం కావల్సిందే. బీసీసీఐ కి సంబంధించిన ఎలాంటి లీగ్స్, టోర్నీలలో ఆడటానికి వీలుండదు. అయితే అశ్విన్ ఇటీవల ఐపీఎల్ కు రిటైర్మెంట్ ఇచ్చాడు. దీంతో అతనికి ఫారిన్ లీగుల్లో ఆడేందుకు అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఫారిన్ లీగ్ ఫ్రాంచైజీల నుంచి అశ్విన్‌కు ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. రీసెంట్ గా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ ఇప్పటికే అశ్విన్‌తో సంప్రదింపులు జరిపారని వార్తలు వచ్చాయి. ఆయన మాట్లాడుతూ "అశ్విన్ లాంటి ఛాంపియన్ ఆటగాడు మా బిగ్‌బాష్ లీగ్ కి వస్తే ఆస్ట్రేలియా క్రికెట్‌కు లాభం" అని అన్నారు. అతడి అనుభవం, ప్రఖ్యాతి బీబీఎల్ స్థాయి పెంచుతుందని నమ్ముతున్నారు. కానీ సమస్య ఏమిటంటే, ఇప్పటికే ఎక్కువ జట్లు తమ బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగించాయి. అందువల్ల ప్రత్యేక కాంట్రాక్టులు, స్పాన్సర్ ఆధారిత డీల్స్ ద్వారా అశ్విన్‌ను తీసుకోవాలని బోర్డు ప్రయత్నిస్తోంది. ఆటగాడిగా మాత్రమే కాకుండా కోచ్‌గా, క్రికెట్ అనాలిస్ట్‌గా కూడా అశ్విన్ తన భవిష్యత్‌ను నిర్మించుకోవాలని అనుకుంటున్నాడు. ఇప్పటికే తన పాడ్‌కాస్ట్‌ల ద్వారా అభిమానులతో నేరుగా కనెక్ట్ అవుతూ ఉ న్నాడు.

బీబీఎల్ లాంటి లీగ్‌లో ఆడటం ద్వారా కోచింగ్‌లోనూ కొత్త విషయాలు నేర్చుకోవచ్చని, మీడియా రోల్స్ లో కూడా అవకాశాలు వెతుక్కోవచ్చని భావిస్తున్నాడు. ఇది కేవలం ఒక లీగ్‌లో ఆడటమే కాకుండా, భవిష్యత్తులో క్రికెట్ లోనే ఓ రోల్ సంపాదించుకోవచ్చు! ఇప్పుడు అభిమానుల మదిలో ఉన్న ప్రధాన ప్రశ్న, అశ్విన్ బీబీఎల్‌లో ఏ జట్టు తరఫున ఆడతాడు? మెల్బోర్న్ స్టార్స్ లేదా రెనిగేడ్స్ జట్లు అశ్విన్‌ను తీసుకోవచ్చని చెబుతున్నారు. ఇది జరిగితే బీబీఎల్‌కు దక్షిణాసియా మార్కెట్ లో మంచి రెస్పాన్స్ ఉంటుంది. అతని అడుగులు ఇతర భారత ఆటగాళ్లకు కూడా మార్గం చూపే అవకాశం ఉంది. ఐపీఎల్ తర్వాత కెరీర్ కొనసాగించాలనుకునే వారికి ఇది ప్రేరణగా నిలుస్తుంది. మొత్తంగా చూస్తే, అశ్విన్ బీబీఎల్‌లో అడుగు పెడతాడా లేదా అనేది ఇంకా క్లారిటీ రాలేదు. కానీ ఆయన పేరు వినిపించడం కూడా లీగ్‌కు కొత్త ఊపు తీసుకువచ్చింది. ఇది ఒక ఆటగాడి వ్యక్తిగత ప్రయాణం మాత్రమే కాదు, భారత క్రికెట్ భవిష్యత్తులో ఒక కొత్త ట్రెండ్ కూడా కావచ్చు.




## సంబరాల్లో విషాదంపై విరాట్ కోహ్లి ఎమోషనల్ పోస్ట్

క్రికెట్ ఆటకు భారతదేశంలో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మరెక్కడా లేదని చెప్పవచ్చు! ముఖ్యంగా యువతరం ఎంతో ఇష్టపడే క్రికెట్, జీవితంలో ఒక ఏమోషన్‌గా మారిపోయింది. %క్రూరా%తో అభిమానం మరింత పెరిగింది. ముఖ్యంగా ఎన్నో ఏళ్ల ఎదురుచూపుల తర్వాత ఒక ఫ్రాంచైజీ ట్రోఫీ గెలిస్తే అది మరింత ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి సందర్భం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు 2024లో వచ్చింది. కానీ ఆ విజయ సంబరాలు విషాదంలో ముగిసాయి. కోట్ల మంది ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోతుంటే, చరిత్రలో నిలిచిపోయేలా ఒక దుర్ఘటన చోటుచేసుకుంది. ఇక ఆ ఘటనపై విరాట్ కోహ్లి తాజాగా ఒక వివరణ ఇవ్వడం వైరల్ అవుతోంది. 2024 జూన్ 4న బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ తొలి ఐపీఎల్ ట్రోఫీ విజయోత్సవం జరిగింది. దాదాపు 2.5 లక్షల మంది అభిమానులు ఒకేచోట గుమికూడారు. ఆనందం, కేరింతలు, పాటలు అన్నీ నడుస్తున్న వేళ ఒక్కసారిగా నియంత్రణ తప్పింది. జనసంద్రంలో గందరగోళం ఏర్పడి తొక్కిసలాట జరిగింది. ఆ క్షణాల్లోనే 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడ్డారు. ఒక టీమ్ సెలబ్రేషన్స్‌తో పండుగ కావాల్సిన సందర్భం విషాద వాతావరణం




సృష్టించింది. ఆ రోజు జరిగిన దుర్ఘటనపై విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. నివేదికల ప్రకారం, సరైన అనుమతులు లేకుండా భారీగా ప్రజలను ఆహ్వానించడం, తగిన సెక్యూరిటీ లేకపోవడం ప్రధాన కారణాలుగా తేలింది. సోషల్ మీడియా ద్వారా ఆర్సీబీ విస్తృతంగా ఫ్యాన్స్‌కి ఆహ్వానం పంపినందు వల్లనే జనాలు అధికంగా వచ్చారని అధికారులు చెప్పారు. పోలీసులు కూడా తక్కువ సంఖ్యలో ఉండటం వల్ల గుమికూడిన జనాన్ని కంట్రోల్ చేయలేకపోయారని అంగీకరించారు. ఫలితంగా ఫ్రాంచైజీనే బాధ్యత వహించాలని విమర్శలు వచ్చాయి. ఆర్సీబీలో ప్రధాన ఆటగాడిగా ఉన్న విరాట్ కోహ్లి, ఆ ఉ త్సవాల్లో ముఖ్య పాత్ర పోషించాడు. కానీ ఈ ఘటన తర్వాత ఆయన మనసు బరువెక్కింది. "మన ఫ్రాంచైజీ చరిత్రలో అత్యంత సంతోషకరమైన రోజు విషాదంగా మారింది. ఆ రోజు జీవితంలో మరచిపోలేని బాధ" అని అన్నారు. "ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కోసం నేను ప్రార్థిస్తున్నాను. వారి నష్టం ఇప్పుడు మన జట్టు కథలో భాగం. ఇక నుంచి జాగ్రత్త, గౌరవం, బాధ్యతతో ముందుకు వెళ్తాం" అని కోహ్లి అన్న మాటలు అభిమానుల హృదయాలను కదిలించాయి. ఈ విషాదం తర్వాత ఆర్సీబీ ఫ్రాంచైజీ వెంటనే చర్యలు తీసుకుంది. మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించింది. "ఆర్సీబీ కేర్స్" పేరుతో ఒక ఫౌండేషన్‌ను కూడా ప్రారంభించింది. దీని ద్వారా భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసే చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చింది. స్టేడియం అధికారులు, లీగ్ నిర్వాహకులు, పోలీసులు కలిసి భద్రతా మార్గదర్శకాలు కఠినంగా పాటించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని స్పష్టం చేసింది. ఆ రోజు జరిగిన విషాదం ఇంకా అభిమానుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. ఒకవైపు తమ జట్టు విజయంపై గర్వం, మరోవైపు నిరపరాధుల ప్రాణనష్టం పై బాధ. ఇక విరాట్ కోహ్లి స్పందన, ఆర్సీబీ చర్యలు అభిమానులకు కొంత ఊరటనిచ్చాయి. కానీ ఆ రోజు సంబరాల్లో కలిసిన కన్నీటి జ్ఞాపకం మాత్రం ఎప్పటికీ మరవలేనిది. ఇకనైనా ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఫ్యాన్స్ రిక్వెస్ట్ చేస్తున్నారు.




## అమాంతం బరువు తగ్గిన రోహిత్ శర్మ

భారత క్రికెట్ జట్టుకు అద్భుతమైన కెప్టెన్‌లలో రోహిత్ శర్మ ఒకరు. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు చిరస్మరణీయ విజయాలు అందించి సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ గుర్తింపు పొందాడు. టీ20, టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన హిట్‌మ్యాన్ 2027 ప్రపంచకప్ వరకు వన్డే క్రికెట్‌లో కొనసాగాలని భావిస్తున్నాడు. అనంతరం క్రికెట్ నుంచి వైదొలగాలననే ప్రణాళికలో రోహిత్ ఉన్నాడు. అతడి క్రికెట్ పక్కనపెడితే రోహిత్ శర్మ బరువు తగ్గాడనే వార్త వైరల్‌గా మారింది. ఏకంగా 20 కిలోల బరువు తగ్గాడని.. స్లిమ్ అయ్యాడని చర్చ జరుగుతోంది. కొంతకాలంగా రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై చర్చ జరుగుతోంది. రోహిత్ ఫిట్‌గా లేడని.. ప్రదర్శన పేలవంగా ఉందని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్ తర్వాత విరాట్, రోహిత్‌లను వన్డే జట్టు నుంచి తప్పించేందుకు బీసీసీఐ యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2027 ప్రపంచకప్ టోర్నీకి శుభ్‌మన్ గిల్ సారథ్యంలో జట్టు వెళ్తుందనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఫిట్‌నెస్ లేని రోహిత్ శర్మతో ఐసీసీ వన్డే ట్రోఫీ కష్టమనే అభిప్రాయం నేపథ్యంలో హిట్‌మ్యాన్ తన ఫిట్‌నెస్‌పై దృష్టి సారించారని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.2024 శ్రీలంక వన్డే సిరీస్ పూర్తి చేయడానికి ముందు రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాడు. రోహిత్ శర్మ తన శరీరాన్ని తిరిగి ఫిట్‌గా మార్చుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడని తెలుస్తోంది. ఇటీవల మాజీ కోచ్ అభిషేక్ శర్మతో కలిసి బెంగళూరులోని ఎన్‌సీఏలో జరిగిన ఫిట్‌నెస్ పరీక్షలో రోహిత్ శర్మ పాల్గొని ఉ త్తీర్ణుడయ్యాడు. ఇప్పుడు అతను పూర్తి ఫిట్‌నెస్‌ను తిరిగి పొందాడనే వార్త అతడి అభిమానులను సంతోషపరుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ శర్మ దాదాపు 20 కిలోల బరువు తగ్గాడని తెలుస్తోంది. 95 కిలోల నుంచి 75 కిలోలకు చేరాడని సమాచారం. ఇటీవల రోహిత్ శర్మ బయట కనిపించిన వీడియో వైరల్ గా మారింది.

## బెంగళూరు బుల్స్‌కు వరుసగా రెండో ఓటమి

విశాఖలోని పోర్టు స్టేడియంలో ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్లో భాగంగా దబాంగ్ ఢిల్లీ, బెంగళూరు బుల్స్ మధ్య జరిగిన మ్యాచ్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ మ్యాచ్‌లో దబాంగ్ ఢిల్లీ 41–34 తేడాతో బెంగళూరు బుల్స్‌పై అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. దీంతో ఢిల్లీ ఈ సీజన్లో తమ మొదటి విజయాన్ని సాధించగా.. బెంగళూరు బుల్స్‌కు ఇది వరుసగా రెండో ఓటమి. దబాంగ్ ఢిల్లీ కెప్టెన్ అశు మాలిక్ ఈ మ్యాచ్‌లో 15 పాయింట్లతో అద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ ఆరంభం నుంచే ఢిల్లీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మూడో నిమిషంలో 2–1 ఆధిక్యంలో ఉన్నప్పుడు.. ఢిల్లీ డిఫెన్స్ 'డూ ఆర్ డై' రైడ్‌లో బుల్స్ రైడర్ ఆకాష్ షిండేను ఔట్ చేసి తమ బలమైన వ్యూహాన్ని చూపించింది. ఐదో నిమిషంలో అశు మాలిక్ చేసిన సూపర్ రైడ్‌తో ఢిల్లీ స్కోర్ 6–1కి పెరిగి బెంగళూరు బుల్స్‌ను ఆలౌట్ చేసే దిశగా నెట్టింది. సూపర్ టాకిల్ సమయంలో కూడా అశు మాలిక్ పాయింట్లు సాధించాడు. అనంతరం ఢిల్లీ డిఫెన్స్ అద్భుతంగా పనిచేసి 10–3 ఆధిక్యం సాధించింది. ఢిల్లీ ఆలౌట్ తర్వాత




కూడా పాయింట్లు సాధిస్తూ ఆధిక్యాన్ని 12–3కి పెంచుకుంది. అయితే యోగేష్.. అశు మాలిక్‌ను ఔట్ చేయడంతో బెంగళూరు బుల్స్ కొంత ఊరట పొందింది. కానీ ఢిల్లీ జట్టు ఆటగాడు నీరజ్ మళ్లీ ఆధిక్యాన్ని 8 పాయింట్ల తేడాతో నిలబెట్టాడు. హాఫ్‌టైమ్ సమయంలో 21–11 ఆధిక్యంలో నిలిచింది. రెండో సగంలో అశు మాలికత్ మరోసారి బుల్స్‌ను ఆలౌట్ చేసి ఢిల్లీకి 28–13 ఆధిక్యం తెచ్చి పెట్టాడు. చివరి ఐదు నిమిషాల్లో బుల్స్ పోరాటం కొనసాగించినప్పటికీ.. అప్పటికే ఆలస్యం కావడంతో పాయింట్ల తేడాను పూడ్చలేకపోయింది. దీంతో దబాంగ్ ఢిల్లీ 41–34 తేడాతో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. ఢిల్లీ జట్టులో నీరజ్ నర్వాల్(7), ఫజల్ అత్రాచలి, సౌరవ్ నందల్(చెరో 3 పాయింట్లు) కూడా బాగా ఆడారు. మరోవైపు బెంగళూరు బుల్స్‌లో ఆకాష్ షిండే(3) నిరాశపరిచాడు. అయితే ఆకాష్ మాలిక్(8), అలీరేజా మీర్‌జైన్(10) కొంత మెరుగైన ప్రదర్శన కనబరిచారు. విశాఖపట్నంలోని పోర్టు స్టేడియంలో జరిగిన ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్, మూడు సార్లు ఛాంపియన్ పట్నా పైరేట్స్ మధ్య హెూరాహెూరీ పోరు జరిగింది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ 39–36 తేడాతో విజయం సాధించింది. జైపూర్ జట్టు తరపున యువ రైడర్ నితిన్ కుమార్ ధంకర్ అద్భుతంగా రాణించి 13 పాయింట్లతో మ్యాచ్ స్టార్‌గా నిలిచాడు. అతనికి తోడుగా, తన పీకేఎల్ అరంగేట్రం చేసిన అలీ సమాది చౌబ్‌తారాష్ కూడా 8 పాయింట్లు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ ఆరంభంలోనే జైపూర్ ఆధిక్యం సాధించింది. నితిన్ కుమార్ రైడింగ్‌లో పాయింట్లు సాధించగా, నితిన్ రావల్, రోనక్ సింగ్, రెజా మిర్‌బఘేరి డిఫెన్స్‌లో రాణించారు. దీంతో మొదటి పది నిమిషాల్లోనే జైపూర్ 10–8 ఆధిక్యాన్ని సాధించింది. అనంతరం రెజా మిర్‌బఘేరి చేసిన ఒక కీలకమైన టాకిల్‌తో జైపూర్, పట్నా పైరేట్స్‌ను ఆలౌట్ చేసి తమ ఆధిక్యాన్ని 21–16కి పెంచుకుంది. మరోవైపు, పట్నా పైరేట్స్ తరపున కెప్టెన్ మణిందర్ సింగ్ ఒంటరి పోరాటం చేసి 15 పాయింట్లతో మెరిశాడు. అతనికి సుధాకర్ మరుతుముత్తు (9 పాయింట్లు), అయాన్ లోచ్చబ్ మద్దతునిచ్చారు. రెండో అర్ధభాగంలో మణిందర్ సింగ్ తన సూపర్–10 పూర్తి చేసి పట్నాకు ఆశలు రేపాడు. అలీ సమాది చౌబతారాష్ తన వేగం, నైపుణ్యంతో జైపూర్ ఆధిక్యాన్ని ఆరు పాయింట్ల వరకు పెంచినప్పటికీ, మణిందర్ సింగ్ రెండు పాయింట్ల రైడ్‌తో ఆధిక్యాన్ని నాలుగు పాయింట్లకు తగ్గించి మ్యాచ్‌ను మరింత ఉ త్కంఠగా మార్చాడు. చివరి వరకు పట్నా జట్టు పోరాడినప్పటికీ, నితిన్ కుమార్, అలీ సమాదిల నిలకడైన ప్రదర్శనతో జైపూర్ పింక్ పాంథర్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ అభిమానులకు మంచి వినోదాన్ని పంచిపెట్టింది.

# యంగ్ హీరో శ్రీ విష్ణు అతిథిగా ఘనంగా "లిటిల్ హార్ట్స్" మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్

ఈ నెల 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ

**"90s మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90s మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ గా రిలీజ్ చేస్తున్నారు.**

మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" మూవీ ఈ నెల 5న థియేటర్స్ లోకి వస్తోంది. థియేటర్స్ కు వెళ్లి మూవీ చూడండి. బాగా ఎంజాయ్ చేస్తారు. ఈ రోజు మా ఈవెంట్ కు గెస్ట్ గా వచ్చినందుకు శ్రీవిష్ణు గారికి థ్యాంక్స్ చెబుతున్నా. అన్నారు.

ఈటీవీ విన్ కంటెంట్ హెడ్ నితిన్ మాట్లాడుతూ – మా ఫస్ట్ థియేట్రికల్ రిలీజ్ మూవీ "లిటిల్ హార్ట్స్" ఈవెంట్ శ్రీవిష్ణు గారి చేతుల మీదుగా జరగడం హ్యాపీగా ఉంది. ఈ సినిమాకు పనిచేసిన టీమ్ అందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. ఈ నెల 5న "లిటిల్ హార్ట్స్" మార్నింగ్ షో కు వెళ్లండి. ఈవినింగ్ షో కు మీ ఫ్యామిలీని తీసుకుని వెళ్తారు. అన్నారు.

హీరోయిన్ శివానీ నాగరం మాట్లాడుతూ – మా మూవీ ఈవెంట్ కు శ్రీవిష్ణు గారు రావడం హ్యాపీగా ఉంది. ఆయన యాక్టింగ్, కామెడీ టైమింగ్ నాకు చాలా ఇష్టం. "లిటిల్ హార్ట్స్" సినిమాకు వర్క్ చేసిన టీమ్ లోని ప్రతి ఒక్కరికి థ్యాంక్స్. అందరు ఎంతో ఎఫర్ట్స్ పెట్టి మంచి మూవీ చేశారు. సింజిత్ తన మ్యూజిక్ తో మూవీకి లైఫ్ ఇచ్చారు. "లిటిల్ హార్ట్స్" సినిమాలోని ప్రతి క్యారెక్టర్ కు ఒక ఆర్క్ ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ లైవ్ లీగా ఉంటూ ఆకట్టుకుంటుంది. అఖిల్ క్యారెక్టర్ తో మౌళి గుర్తుండిపోతాడు. మార్నింగ్ షో చూసిన వాళ్లు తప్పకుండా ఈవెనింగ్ షోకు తమ ఫ్యామిలీతో వెళ్తారు. "లిటిల్ హార్ట్స్" లాంటి మంచి మూవీ రూపొందించిన డైరెక్టర్ సాయి మార్తాండ్ కు థ్యాంక్స్.

వెళ్లరు అని మాకు తెలుసు. కంటెంట్ నచ్చితే తప్పకుండా చూస్తారు. "లిటిల్ హార్ట్స్" చూసిన వారికి మా మౌళి బాగా నచ్చేస్తాడు. ఒక యంగ్ టీమ్ కు ఫ్రీడమ్ ఇచ్చి వర్క్ చేయిస్తే ఎలాంటి మంచి ఔట్ పుట్ వస్తుందో "లిటిల్ హార్ట్స్" ప్రీ రిలీజ్ ఈవెంట్ తో తెలుస్తోంది. ఈటీవీ విన్ నుంచి ఇటీవల క్రియేటివ్ కంటెంట్స్ వస్తున్నాయి. ఆ క్రమంలో వస్తున్న మూవీనే లిటిల్ హార్ట్స్. ఈ సినిమాకు ఏమాత్రం క్రెడిట్ వచ్చినా అది ఆదిత్య హాసన్ కు, ఈటీవీ విన్ వారికే దక్కాలి. వాళ్లు సినిమా చేసి మా దగ్గరకు తీసుకొచ్చారు. సాయి మార్తాండ్ కాంప్రమైజ్ కాకుండా తను అనుకున్నట్లు సినిమాను రూపొందించాడు. కొన్ని డైలాగ్స్ నా సూచనలు గౌరవించి రిమూవ్ చేశాడు. మనసులో అనుకున్నది ప్రేక్షకులకు చెప్పాలని ప్రయత్నించాడు డైరెక్టర్. అతనికి మంచి ఫ్యూచర్ ఉండాలని కోరుకుంటున్నా. నాకు అనిల్ రావిపూడి గారు, శ్రీవిష్ణు గారి కామెడీ అంటే ఇష్టం. ఆయన ఈ రోజు మా ఈవెంట్ కు రావడం హ్యాపీగా ఉంది. "లిటిల్ హార్ట్స్" టీమ్ అందరికీ గొప్ప సక్సెస్ రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ – ఈ రోజు మా మూవీ ఈవెంట్ కు వచ్చిన శ్రీ విష్ణు గారికి థ్యాంక్స్. "లిటిల్ హార్ట్స్" సినిమాకు యంగ్ ఎనర్జిటిక్ టీమ్ వర్క్ చేశారు. ఈ టీమ్ తో పనిచేయడం కూడా ఫన్ గా ఉంది. చదువుకోని వాళ్లం చాలా మంది ఈ



"లిటిల్ హార్ట్స్" సినిమా ఈ నెల 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను యంగ్ హీరో శ్రీవిష్ణు ముఖ్య అతిథిగా హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" మూవీకి మిక్సింగ్ సహా మ్యూజిక్ పరంగా అన్ని కార్యక్రమాలు పూర్తిచేశాం. ఇలాంటి ఒక మంచి మూవీకి వర్క్ చేసినందుకు హ్యాపీగా ఉంది. సక్సెస్ మీట్ లో మళ్లీ డీటెయిల్ గా మాట్లాడుతూ. అన్నారు.

డీవోపీ సూర్య బాలాజీ మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" మూవీకి వర్క్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. మా సాయి మార్తండ్ కాంప్రమైజ్ కాకుండా మూవీని రూపొందించాడు. నాకు సపోర్ట్ అందించిన ఈటీవీ విన్ కు థ్యాంక్స్. మా కాస్ట్ అండ్ క్రూ అందరికీ ఈ సినిమా మంచి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.

నటి అనితా చౌదరి మాట్లాడుతూ – 90's బయోపిక్ చూశాక మా ఇంట్లో వాళ్లు ఇలాంటి ప్రాజెక్ట్ చేయొచ్చు కదా అని అడిగేవారు. వాళ్లు అడిగినట్లే అలాంటి మూవీ చేసే అవకాశం "లిటిల్ హార్ట్స్"తో వచ్చింది. ఈ నెల 5న ఈ మూవీ రిలీజ్ కు వస్తోంది. టీచర్స్ డేతో పాటు ఓనమ్ కూడా వస్తోంది. థియేటర్స్ లో "లిటిల్ హార్ట్స్" చూస్తూ బాగా నవ్వుకుంటారు. మాది గ్యారెంటీ. అన్నారు.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మురళీ పున్న మాట్లాడుతూ – ఆదిత్య నేను మంచి ఫ్రెండ్స్. ఈ రోజు అతను ఈవెంట్ కు రాలేకపోయాడు. "లిటిల్ హార్ట్స్" చిత్రాన్ని బన్నీవాస్ గారికి చూపించినప్పుడు చాలా ఎంజాయ్ చేశారు. బన్నీవాస్, వంశీ నందిపాటి వల్లే మా మూవీ గ్రాండ్ గా రిలీజ్ అవుతోంది. అన్నారు.

ఈటీవీ విన్ హెడ్ సాయి కృష్ణ

అలాగే వంశీ నందిపాటి గారు, బన్నీ వాస్ గారు గ్రాండ్ గా మా మూవీని రిలీజ్ చేస్తున్నారు. వాళ్లిద్దరికీ థ్యాంక్స్. అన్నారు.

హీరో మౌళి తనూజ్ మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" సినిమాకు సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. మీ వల్లే మా మూవీ ఇంతగా ఆడియెన్స్ లోకి వెళ్తోంది. కానీ కొందరు సోషల్ మీడియాలో కావాలనే మా మూవీని నెగిటివ్ చేయాలని చూస్తున్నారు. నెగిటివ్ కామెంట్స్ రాస్తున్నారు. మా సినిమాను బాయ్ కాట్ చేయాలని అంటున్నారు.

ఎప్పుడో నేను ఎవరినో ఏదో అన్నానని, వారి మీద కామెంట్ చేశానని చెబుతూ "లిటిల్ హార్ట్స్" మూవీకి నెగిటివ్ చేస్తున్నారు. వీళ్లు మనలో ఒకరు ఎదుగుతుంటే కాళ్లు పట్టి కిందకు లాగే టైప్ మనుషులు. మీకు వార్నింగ్ ఇస్తున్నా. మిమ్మల్ని మా మూవీ ద్వారా నవ్విస్తా, మీ మనసులు గెలుచుకుంటా. మీ ఫ్యామిలీతో కలిసి మా సినిమాకు వచ్చి ఎంజాయ్ చేసేలా చేస్తాం. సో తప్పకుండా మా "లిటిల్ హార్ట్స్" సినిమా చూసేందుకు థియేటర్స్ కు రావాలని కోరుతున్నా. అన్నారు.

మిత్రమండలి మూవీ ప్రొడ్యూసర్ భాను మాట్లాడుతూ – మా మిత్రమండలి మూవీ రిలీజ్ చేయాల్సిన డేట్ ఇది. "లిటిల్ హార్ట్స్" వాళ్లు తీసుకున్నారు. "లిటిల్ హార్ట్స్"తో ఒక మంచి మూవీ చేసినట్లు ఈ పాజిటివ్ వైబ్స్ తోనే తెలుస్తోంది. ఎంటైర్ టీమ్ కు ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ బన్నీవాస్ మాట్లాడుతూ – మా భాను ఇందాక చెప్పినట్లు నా బ్యానర్ మీద ఫస్ట్ రిలీజ్ చేయాల్సిన సినిమా మిత్రమండలి. అయితే "లిటిల్ హార్ట్స్"ను ఆ డేట్ కు తీసుకొస్తున్నాం. ఈ సినిమా ఎంత నచ్చితే నేను నా బ్యానర్ నుంచి ఫస్ట్ మూవీగా తీసుకొస్తున్నానో అర్థం చేసుకోండి. "లిటిల్ హార్ట్స్" సినిమా చూడండి అంటే మీరు థియేటర్ కు

మూవీకి వర్క్ చేశాం. మేమంతా కలిసి టీచర్స్ డే రోజున మీ ముందుకు "లిటిల్ హార్ట్స్"తో వస్తున్నాం. పొలిమేర మూవీ తర్వాత కాన్ఫిడెంట్ గా చెబుతున్నా "లిటిల్ హార్ట్స్" తో గట్టిగా సక్సెస్ కొట్టబోతున్నాం. మీ అందరి సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ – కొన్ని సినిమాల ప్రమోషనల్ కంటెంట్ చూడగానే మూవీ చూడాలని అనిపిస్తుంది. "లిటిల్ హార్ట్స్" అలాంటి క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. థియేటర్ లో "లిటిల్ హార్ట్స్" చూడాలని అనిపించింది. 90's బయోపిక్ చూశాక ఆదిత్య హాసన్ ఒక కొత్త తరహా ప్లెజెంట్ కామెడీ క్రియేట్ చేశాడనే ఫీల్ కలిగింది. ఆయన ప్రొడ్యూసర్ గా వస్తున్న "లిటిల్ హార్ట్స్" కూడా అలాగే బాగా నవ్విస్తుందని ఎక్స్ పెక్ట్ చేయొచ్చు. ఈ మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా.

ఈ సినిమా పెద్ద హిట్ అయి మీ అందరికీ మంచి పేరు తీసుకురావాలి. మౌళి గురించి మన వాళ్లు చెప్పారు. అతని బ్యాక్ గ్రౌండ్ తెలిశాక వాళ్లు చెప్పింది నిజమేనని అర్థమైంది. ఈటీవీ వాళ్లు ఈ మధ్య సరికొత్త కంటెంట్ అందిస్తున్నారు. మేము గతంలో ఏదైనా సినిమా చేస్తే రిలీజ్ కోసం సురేష్ బాబు, దిల్ రాజు గారి దగ్గరకు వెళ్లేవాళ్లం. ఇప్పుడు బన్నీ వాస్ గారు చిన్న సినిమా పెద్ద సినిమా అని చూడకుండా కంటెంట్ బాగుంటే రిలీజ్ చేస్తున్నారు, ఆ సినిమాను బాగా ప్రమోట్ చేస్తున్నారు. పెద్ద సినిమాలతో పాటు చిన్న చిత్రాలూ మీరు రిలీజ్ చేయాలని కోరుతున్నా. ఇలాంటి కొత్త టీమ్ నుంచే ఎవరైనా పాపులర్ కావొచ్చు.

మీమర్స్ వల్లే మన స్ట్రెస్ రిలీఫ్ అవుతుంటుంది. అలాంటి మీ మధ్య నుంచి వచ్చిన డైరెక్టర్ సాయి మార్తాండ్ కు మీ సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నా. ఈ నెల 5న థియేటర్స్ కు వచ్చి "లిటిల్ హార్ట్స్" సినిమాను బిగ్ హార్ట్ మూవీ చేస్తారని ఆశిస్తున్నా. అన్నారు.

## ఘాటీలో చేసిన శీలావతి క్యారెక్టర్

# నా కెరీర్‌లో ఎప్పటికీ నిలిచిపోతుంది

### ఘాటీ ప్రేక్షకులకు గ్రేట్ థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది: క్వీన్ అనుష్క శెట్టి

క్వీన్ అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్ గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. UV క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో క్వీన్ అనుష్క శెట్టి విలేకర్ల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మీ ఫిలిం జర్నీలో 20 ఇయర్ ఇది. ఇలాంటి సందర్భంలో ఘాటి లాంటి యాక్షన్ అడ్వెంచర్ సినిమా చేయడం ఎలా అనిపిస్తుంది?**

–చాలా ఎక్సైటింగ్ గా ఉంది. ఘాటీలో చేసిన శీలావతి అమేజింగ్ క్యారెక్టర్. ఇలాంటి క్యారెక్టర్ ని నేను గతంలో ఎప్పుడూ చేయలేదు. చాలా బ్యూటిఫుల్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్. కంఫర్ట్ జోన్ ని దాటి చేసిన సినిమా ఇది.

– అరుంధతి, రుద్రమదేవి, బాహుబలి, భాగమతి.. ఈ సినిమాలన్నిటిలోనూ చాలా బలమైన పాత్రలు చేశాను. ఘాటిలో చేసిన శీలావతి క్యారెక్టర్ కూడా అంత బలంగా ఉంటూనే ఒక డిఫరెంట్ షేడ్ తో ఉంటుంది.

–ప్రతి విమెన్ సింపుల్ గా సున్నితంగా కనిపిస్తున్నప్పటికీ ఏదైనా ఒక సిచువేషన్ వచ్చినప్పుడు ఒక బలమైన పిల్లర్ లాగా నిలబడతారు. విమెన్ లో ఉండే గొప్ప క్వాలిటీ అది. క్రిష్ గారు అలాంటి ఒక బలమైన పాత్రని తీర్చిదిద్దారు.

**ఘాటీ కథ విన్నప్పుడు మీ రియాక్షన్ ఏమిటి?**

–క్రిష్ గారు, రచయిత శ్రీనివాస్ గారు ఈ కథ చెప్పినప్పుడు ఆ కల్చర్ చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. లొకేషన్స్ కి వెళ్ళిన తర్వాత ఒక కొత్త క్యారెక్టర్, కల్చర్, ఒక కొత్త విజువల్ ని ఆడియన్స్ కి చూపించబోతున్నామనే ఎక్సైట్మెంట్ కలిగింది.

**ఘాటిలో గంజాయి ఎలిమెంట్ ఉంది కదా.. అది ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది?**

–క్రిష్ గారు ఎప్పుడు కూడా సోషల్ గా రెలెవెంట్ ఉండే కథలనే ఎంచుకుంటారు. సొసైటీలో ఉండే సీరియస్ ఇష్యూ ఇది. మేము ఈ సినిమాని యాక్షన్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ గానే తీసాం. ఐతే ఈ కథలోనే చక్కని సందేశం కూడా ఉంది. అది చాలా పాజిటివ్ గా ఉంటుంది.

**వేదం తర్వాత క్రిష్ గారు మీరు కలిసి చేస్తున్న సినిమా ఇది. ఆ అంచనాల్ని ఉంటుందా?**

–కచ్చితంగా. వేదంలో సరోజ పాత్రకి కొనసాగింపుగా ఒక సినిమా చేద్దాం అనుకున్నాం. కానీ ఆర్గానిక్ గా ఏదైనా ఒక కథ వస్తే బాగుంటుందని ఎదురు చూశాం. అలాంటి సమయంలో ఘాటి లాంటి అద్భుతమైన కథ కుదిరింది. క్రిష్ గారు నాకు ఎప్పుడు కూడా చాలా అద్భుతమైన పాత్రలు ఇస్తున్నారు. ఈ విషయంలో ఆయనకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇందులో శీలావతి క్యారెక్టర్ నా ఫిల్మోగ్రఫీలో ఎప్పటికీ నిలిచిపోతుంది.

ఈ సినిమాని ఆంధ్ర ఒరిస్సా బోర్డర్లో షూట్ కదా. రిమోట్ ఏరియాలో కూడా మిమ్మల్ని చూడడానికి భారీ సంఖ్యలో అభిమానులు వచ్చారని విన్నాం?

–అభిమానులు, ప్రేక్షకులకి ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటాను. రాజమౌళి గారు లాంటి దర్శకులు బాహుబలి లాంటి చిత్రాలతో అద్భుతంగా ప్రజెంట్ చేయడం వలనే అన్ని వైపులా రీచ్ అయింది. ఒక మంచి చేస్తే ప్రపంచం నలుమూలల నుంచి గుర్తింపు దొరుకుతుంది. ఇది పవర్ ఆఫ్ సినిమాగా భావిస్తున్నాను. అరుంధతి నుంచి ఇప్పటి వరకు నాకు ఎన్నో అద్భుతమైన పాత్రలు ఇచ్చిన దర్శక నిర్మాతలు అందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**ఘాటీ నిర్మాతల గురించి?**

–రాజీవ్ రెడ్డి గారికి, యువి క్రియేషన్స్ కి థాంక్స్ చెప్పాలి. ఇలాంటి ఒక డిఫరెంట్ సబ్జెక్ట్ ని బిలీవ్ చేసి నాపై నమ్మకం ఉంచి ఇంత గ్రాండ్ స్కేల్లో సినిమా చేసినందుకు వారికి కృతజ్ఞతలు. వారితో జర్నీ ఎప్పుడూ అద్భుతంగానే వుంటుంది.

**ఈ సినిమా కోసం పెద్ద కొండలు ఎక్కే వారిని విన్నాం.. ఈ షూటింగ్ ఎక్స్పీరియన్స్ ఎలా జరిగింది?**

–నేను చేసిన చాలా సినిమాలు హార్డ్ వర్క్ తో కూడుకున్నవే. ఘాటిలో కూడా ఫిజికల్ హార్డ్ వర్క్ ఉంది. అయితే ఇలాంటి కొత్త లొకేషన్స్ లో షూట్ చేయడం చాలా ఎక్సైటింగ్ గా అనిపించింది. అయితే క్రిష్ గారు షూటింగ్ చాలా చక్కగా ప్లాన్ చేశారు. అలాంటి కొత్త లొకేషన్స్ షూట్ చేయడం మెమరబుల్ ఎక్స్ పీరియన్స్.

**విక్రమ్ ప్రభు గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

–విక్రమ్ ప్రభు గారు నాకు ముందు నుంచే తెలుసు. ఆయన కుమ్కి సినిమా నాకు చాలా ఇష్టం. విక్రమ్ గారు వెరీ నైస్ జెంటిల్మెన్. దేశిరాజు క్యారెక్టర్ కి పర్ఫెక్ట్ యాప్ట్.

**డి ఓ పి మనోజ్ గురించి?**

–మనోజ్ కెమెరా వర్క్, సాగర్ మ్యూజిక్ ఈ సినిమాకి ఫ్రెష్ నెస్ తీసుకొచ్చాయి. ఈ సినిమాలో మ్యూజిక్ ఒక క్యారెక్టర్ లాగా ఉంటుంది. క్రిష్ గారు ఈ సినిమా కోసం మూడు పాటలు రాశారు. అందులో కుందేటి చుక్క అని ఆయన చేసిన పదప్రయోగం నాకు చాలా ఇష్టం. ఆయన చిన్నచిన్న మాటలతో కథలో గొప్ప డెప్త్ ని తీసుకొస్తారు.

**మీరు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండరు. బయట కూడా ఎక్కువగా కనిపించరు. మీ లిజర్ టైం లో ఏం చేస్తుంటారు?**

–నేను చాలా ఎక్కువ ట్రావెల్ చేస్తాను. చదువుతాను. ప్రస్తుతం మహాభారతం చదువుతున్నాను. మూవీస్ కూడా చూస్తాను. గత రెండేళ్లుగా ఎక్కువగా ఫ్యామిలీతో సమయం గడుపుతున్నాను.

**మీరు ఇంకా చేయాలనుకునే క్యారెక్టర్ ఏదైనా ఉందా?**

–అవుట్ అండ్ అవుట్ నెగిటివ్ క్యారెక్టర్ చేయాలని ఉంది. ఒక బలమైన క్యారెక్టర్ కుదిరితే కచ్చితంగా నెగిటివ్ రోల్ చేస్తాను.



## స్టార్ హీరో కిచ్చా సుదీప్ భారీ పాన్ ఇండియా మూవీ "మార్క్" టైటిల్ గ్లింప్స్ రిలీజ్, ఈ క్రిస్మస్ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న సినిమా

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ నటిస్తున్న 47వ చిత్రానికి "మార్క్" టైటిల్ ఖరారు చేశారు. ఈ రోజు ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. "మార్క్" చిత్రాన్ని టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్యజ్యోతి ఫిలింస్, కిచ్చా క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సెంథిల్, త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. భారీ యాక్షన్ డ్రామా కథతో దర్శకుడు విజయ్ కార్తికేయా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. "మార్క్" సినిమా ఈ క్రిస్మస్ పండగకు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. t"మార్క్" సినిమా టైటిల్ గ్లింప్స్ పవర్ ఫుల్ గా ఉండి ఆకట్టుకుంటోంది. మ్యాడ్, ఆటిట్యూడ్, రూత్ లెస్, కింగ్...అంటూ మార్క్ పేరులోని అక్షరాలకు డెఫనేషన్ ఇచ్చారు. ఈ గ్లింప్స్ లో అజయ్ మార్కండేయ పాత్రలో కిచ్చా సుదీప్ ను ఇంటెన్స్ లుక్ లో పరిచయం చేశారు. ఆయన క్యారెక్టర్ పేరుతోనే టైటిల్ "మార్క్" ఉండబోతోంది. ఈ గ్లింప్స్ కు అజనీష్ లోకనాథ్ అందించిన బీజీఎం ఆకర్షణగా నిలుస్తోంది. కిచ్చా సుదీప్ కెరీర్ లో బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న "మార్క్" సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.



## అమెజాన్ MGM స్టూడియో ఇండియా, అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో రూపొందుతున్న మసాలా ఎంటర్టైనర్ నిశాంచి ట్రైలర్ విడుదల

అమెజాన్ MGM స్టూడియో ఇండియా తన రాబోయే నిశాంచి ట్రైలర్ ను ఈరోజు విడుదల చేశారు .. అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. జార్ పిక్చర్స్ బ్యానర్‌పై అజయ్ రాయ్, రంజన్ సింగ్ నిర్మాణంలో, ఫ్లిప్ ఫిల్మ్స్ సహకారంతో తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రసూన్ మిశ్రా, రంజన్ చందేల్, అనురాగ్ కశ్యప్ కథనాన్ని అందించారు.

డెబ్యుటెంట్ ఐశ్వరి థాకరే బబ్లూ – దబ్లూ అనే కవల సోదరుల ద్విపాత్రాభినయం చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నారు. వేదిక పింటో, మోనిక పన్వర్, మొహమ్మద్ జీషాన్ ఆయుబ్, కుముద్ మిశ్రా తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

2000వ దశకపు చిన్న పట్టణ ఉత్తర్ ప్రదేశ్ నేపథ్యంలో సాగిన ఈ కథలో యాక్షన్, డ్రామా, రొమాన్స్, హాస్యం, మా కా ప్యార్తో పాటు ఫుల్ మసాలా ఎంటర్టైయిన్‌మెంట్ ప్యాకేజీని అందించేలా ట్రైలర్ రూపొందింది.


“భారతీయ సినిమాకు తనదైన ముద్ర వేసిన అనురాగ్ కశ్యప్‌తో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఐశ్వరి, వేదిక పింటో సహా మొత్తం తారాగణం అద్భుతమైన నటనను ప్రదర్శించారు. థియేటర్లలో ఈ మాయాజాలాన్ని చూడాలని ఎదురుచూస్తున్నాం,” అని నిఖిల్ మధోక్, డైరెక్టర్ & హెడ్ ఆఫ్ ఇండియా ఒరిజినల్స్, అమెజాన్ MGM స్టూడియో ఇండియా & ప్రైమ్ వీడియో అన్నారు.

నిశాంచి – ప్రేమ, ఘర్షణ, సంగీతం, భావోద్వేగాల కలయికగా రాబోతున్న ఈ మసాలా ఎంటర్టైయినర్ సెప్టెంబర్ 19న థియేటర్లలో విడుదల కానుంది.



## సూపర్ హీరో తేజ సజ్జా, మనోజ్ మంచు, కార్తీక్ ఘట్టమనేని, టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పాన్ ఇండియా ఫిల్మ్ 'మిరాయ్' నుంచి అంబికగా శ్రియ శరణ్ స్పెషల్ పోస్టర్ రిలీజ్

సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా సూపర్ హీరో విజువల్ వండర్ 'మిరాయ్'లో సూపర్ యోధ పాత్రలో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రంలో శ్రియ శరణ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. మేకర్స్ తాజాగా శ్రియను అంబికగా పరిచయం చేస్తూ ఒక ప్రత్యేక పోస్టర్‌ను రిలీజ్ చేశారు.



శ్రియ శరణ్ పవర్ ఫుల్ మదర్ క్యారెక్టర్ లో నటిస్తున్నారు. ఈ ఎపిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ అడ్వెంచర్ ఆమె పాత్ర చాలా స్ట్రాంగ్ ఎమోషన్ తో వుండబోతుంది. ఈ పోస్టర్ సూపర్ హీరో ప్రయాణం వెనుక ఉన్న ఎమోషన్ ని హైలైట్ చేస్తుంది.

ఈ చిత్రంలో తేజ సజ్జ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, జయరామ్, జగపతిబాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహించడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే స్క్రీన్‌ప్లేను కార్తీక్ స్వయంగా రూపొందించారు. మణిబాబు కరణం రచన, సంభాషణలకు కీలకంగా పని చేశారు. గౌర హరి సంగీతం, ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సుజిత్ కుమార్ కొల్లి పని చేస్తున్నారు. మిరాయ్ సెప్టెంబర్ 12న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756